

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను



సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 145 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 22 మే 2025 | వెల : 4/-






## కేంద్ర మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం

# ఫిక్స్?

### ఏపీ, తెలంగాణ నేతలకు జాక్‌పాట్..!

### 20 నుంచి 30 మంది మంత్రుల మార్పు..





- కేంద్రంలో మోదీ సర్కార్ 12 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానానికి చేరుకుంటున్న వేళ..
- అటు కేబినెట్ ప్రక్షాళన, ఇటు దేశవ్యాప్తంగా భారీ ఉత్సవాలకు బీజేపీ అధిష్ఠానం పక్కా ప్లాన్ రెడీ
- ముఖ్యంగా రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సీనియర్లకు, అలాగే ఏపీ, బీహార్‌లోని మిత్రపక్షాలకు ఈ పునర్వ్యవస్థీకరణలో సముచిత స్థానం దక్కబోతున్నట్లు సమాచారం.
- ఇప్పటికే గత శాఖల వారీగా మంత్రుల పనితీరుపై ప్రధాని మోదీ క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు
- పథకాల పథకాల అమలు, లక్ష్యాల సాధన, పరిపాలనా బాధ్యతల్లో ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించారు
- కొన్ని శాఖల పేలవమైన పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రధాని..

*ఈసారి జరగబోయే పునర్వ్యవస్థీకరణలో దాదాపు 20 నుంచి 30 మంది మంత్రుల వరకు మార్పులు చేర్పులు ఉండవచ్చని ఢిల్లీ వర్గాల సమాచారం. పనితీరు సరిగ్గా లేని కొందరు సీనియర్లను తప్పించి, వారి స్థానంలో కొత్త ముఖాలకు, ముఖ్యంగా యువత, మహిళలకు కేబినెట్‌లో చోటు కల్పించే యోచనలో బీజేపీ అధిష్ఠానం ఉంది. గతంలో మోదీ 2.0 హయాంలో జూలై 7, 2021న జరిగిన అతిపెద్ద కేబినెట్ ప్రక్షాళనలో 43 మంది కొత్త మంత్రులు ప్రమాణం చేయగా, 12 మంది సీనియర్లకు ఉద్వాసన పలికారు. ఇప్పుడు కూడా అదే తరహాలో గట్టి నిర్ణయాలు తీసుకోనున్నారు. అయితే రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయిలో పట్టున్న కొందరు అనుభవజ్ఞులైన సీనియర్ నేతలకు మళ్లీ కేబినెట్‌లో చాన్స్ ఇవ్వనున్నారు.*


2




### అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి




ఇంధన సంక్షోభం వేళ గుడ్‌న్యూస్

### రాజస్థాన్‌లో భారీగా బయటపడ్డ నేచురల్ గ్యాస్ నిల్వలు

## హ్యామ్ రోడ్లకు

# గ్రీన్ సిగ్నల్

- రాష్ట్రవ్యాప్తంగా భారీ రహదారి విస్తరణకు మంత్రివర్గం శ్రీకారం
- హ్యామ్ రోడ్లకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్
- రాష్ట్రవ్యాప్తంగా భారీ రహదారి విస్తరణకు శ్రీకారం
- రూ.13 వేల కోట్లతో భారీ ప్రాజెక్టు
- గ్రామీణ రహదారులకూ ప్రాధాన్యం
- జూన్ 2న శంకుస్థాపన



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో రహదారి మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న హ్యామ్ (హైబ్రిడ్ అన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. ఈ ప్రాజెక్టు కింద మొత్తం 441 రహదారులను 34 ప్యాకేజీల్లో అభివృద్ధి చేయనున్నారు. సుమారు రూ.13,006.27 కోట్ల వ్యయంతో 6,092.37 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా రహదారి నెట్‌వర్క్‌ను మెరుగుపరచడంలో ఇది కీలక ముందడుగుగా - మిగతా3లో



## వారికి మాత్రమే

# టికెట్లు ఇస్తాం

- కేటీఆర్ సంచలన ప్రకటన..!!
- 2023 ఎన్నికల్లో సీట్ల విషయంలో చోటు చేసుకున్న పొరపాట్లతో ఈ సారి బీఆర్ఎస్ ముందస్తుగానే అప్రమత్తం
- పూర్తి స్థాయి సమాచారంతో సర్వేల ద్వారా ఎవరు గెలుస్తారో వారికే సీటు
- ప్రజల చుట్టూ తిరిగే నాయకులకు సర్వేల ఆధారంగానే టికెట్లు ఇస్తాం

## అకాల వర్షాలతో

# రైతులు ఆందోళన చెందవద్దు

- పౌర సరఫరాలు, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం
- తాలు, తరుగు పేరుతో కోతలు వేస్తే కఠిన చర్యలు తప్పవు
- రైతుకు నష్టం చేసే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదు
- కాంటా కోసం వేచి ఉన్న 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి
- కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలని స్పష్టం



## లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు

- నీట్ పేపర్ లీక్‌పై రాహుల్ గాంధీ ఫైర్
- నీట్-యూజీ పేపర్ లీక్‌పై ప్రధాని మోదీ మౌనంపై రాహుల్ గాంధీ విమర్శలు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని మరోసారి డిమాండ్



# కేంద్ర మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్?



మోదీ 3.0 ప్రభుత్వం మరో కొన్ని రోజుల్లో రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకోనుంది. ఈ కీలక మైలురాయిని పురస్కరించుకుని కేంద్రమంత్రివర్గంలో భారీ మార్పులు, చేర్పులకు అంతర్గతంగా చకచకా సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గత శాఖల వారీగా మంత్రుల పనితీరుపై ప్రధాని మోదీ క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు, లక్ష్యాల సాధన, పరిపాలనా బాధ్యతల్లో ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించారు. కొన్ని శాఖల పేలవమైన పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రధాని.. మంత్రులు, అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. దేశ పురోభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సైనిక క్రమశిక్షణతో పని చేయాలని, ప్రజాధనాన్ని వీలైనంతగా పొదుపు చేయాలని స్పష్టం చేశారు. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ వ్యవస్థ పనితీరు మారాలని, వికసిత భారత్ లక్ష్యం కోసం రంగాల వారీగా దూసుకుపోవాలని మోదీ పిలుపునిచ్చారు.

**20 నుంచి 30 మంది మంత్రుల మార్పు..**

ఈసారి జరగబోయే పునర్వ్యవస్థీకరణలో దాదాపు 20 నుంచి 30 మంది మంత్రుల వరకు మార్పులు చేర్పులు ఉండవచ్చని ఢిల్లీ వర్గాల సమాచారం. పనితీరు సరిగ్గా లేని కొందరు సీనియర్లను తప్పించి, వారి స్థానంలో కొత్త ముఖాలకు, ముఖ్యంగా యువత, మహిళలకు కేబినెట్‌లో చోటు కల్పించే యోచనలో బీజేపీ అధిష్ఠానం ఉంది. గతంలో మోదీ 2.0 హయాంలో జూలై 7, 2021న జరిగిన అతిపెద్ద కేబినెట్ ప్రక్షాళనలో 43 మంది కొత్త మంత్రులు ప్రమాణం చేయగా, 12 మంది సీనియర్లకు ఉద్వాసన పలికారు. ఇప్పుడు కూడా అదే తరహాలో గట్టి నిర్ణయాలు తీసుకోనున్నారు. అయితే రాబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, క్షేత్రస్థాయిలో పట్టున్న కొందరు అనుభవజ్ఞులైన సీనియర్ నేతలకు మళ్లీ కేబినెట్‌లో చాన్స్ ఇవ్వనున్నారు.

**ఏడు రాష్ట్రాల ఎన్నికలే టార్గెట్..**

రాబోయే 2027 నాటికి దేశంలోని ఏడు కీలక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో భాగంగా వచ్చే ఏడాది ఫిబ్రవరి-మార్చి నెలల్లోనే ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్ రాష్ట్రాలకు.. అలాగే ఈ ఏడాది నవంబర్-డిసెంబర్‌లో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ ఎన్నికలను బీజేపీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండటంతో ఆయా రాష్ట్రాల నుంచి గెలిచిన నేతలకు కేంద్ర కేబినెట్‌లో సముచిత స్థానం దక్కనుంది. మరోవైపు దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలనే వ్యూహంలో భాగంగా తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా కొందరు కీలక నేతలకు మంత్రివర్గంలో ప్రాధాన్యత ఇచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

**పార్టీ లైన్‌లో సంస్థాగత మార్పులు..**

జూన్ 9 నాటికి మోదీ ప్రభుత్వం కేంద్రంలో 12 ఏళ్ల సుదీర్ఘ పాలనను పూర్తి చేసుకోనుంది. ఈ లోపే బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ తన నూతన కార్యవర్గాన్ని ప్రకటించే అవకాశం ఉంది. ఇటీవల ఐదు రాష్ట్రాల ఎన్నికల వల్ల ఈ ప్రక్రియ ఆలస్యమైంది. అలాగే యూపీలో కొత్తగా ఎన్నికైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పంకజ్ చౌదరి కూడా తన కొత్త టీమ్‌ను ప్రకటించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రివర్గం నుండి ఉద్వాసనకు గురయ్యే సీనియర్ నేతలను జాతీయ స్థాయిలో నితిన్ నవీన్ టీమ్‌లోకి తీసుకునే చాన్స్ ఉంది. దీనివల్ల ప్రభుత్వంలో బాధ్యతలు తగ్గినా.. పార్టీ పరంగా వారికి తగిన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని బీజేపీ భావిస్తోంది. అలాగే మోదీ 3.0 లో ఉన్న మిత్రపక్షాల సూచనల మేరకు కేంద్ర మంత్రివర్గంలో మార్పులు ఉంటాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల నుంచి మిత్రపక్షాల నేతలకు కేబినెట్‌లో మరికొన్ని కీలక పదవులు దక్కే అవకాశాలు ఉన్నాయి.

**12 ఏళ్ల పాలన.. దేశవ్యాప్తంగా బీజేపీ భారీ ఉత్సవాలు..**

కేంద్రంలో మోదీ సర్కార్ 12 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జూన్ 5 నుంచి 21 వరకు "12 ఏళ్ల విశ్వాసం-వికాసం-జన సంక్షేమం" పేరిట దేశవ్యాప్తంగా భారీ ఎత్తున వేడుకలు నిర్వహించాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ రాష్ట్రాల అధ్యక్షులను ఆదేశించారు. జూన్ 8, 9 తేదీల్లో ఢిల్లీలో భారీ మీడియా సంవాద్ కార్యక్రమం, జూన్ 11, 12 తేదీల్లో ఎన్డీయే ముఖ్యమంత్రులు, మంత్రుల ప్రత్యేక సమావేశం జరగనుంది. ప్రత్యేక జనసంపర్క ప్రచారంలో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు ఒక రోజంతా గడపనున్నారు. మూడు రోజుల పాటు జన సంక్షేమ శిబిరాలు నిర్వహించి ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపడతారు. జూన్ 5న అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతి మండలంలో భారీగా నిర్వహించనున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న ఇంధన సంక్షేమ పరిస్థితుల దృష్ట్యా నేతలు వ్యక్తిగత కాన్వాయ్‌లు కాకుండా కార్ పూలింగ్ లేదా ప్రజా రవాణాను వాడాలని అధిష్ఠానం కఠిన ఆదేశాలు జారీ చేసింది. అలాగే కేవలం స్వదేశీ ఉత్పత్తులనే ప్రోత్సహించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసింది.

# లక్షల మంది విద్యార్థుల భవిష్యత్ ప్రమాదంలో పడినా ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు



నీట్-యూజీ 2026 పేపర్ లీక్ వివాదంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మౌనం వహించడాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శించారు. వరుసగా జరుగుతున్న నీట్ పేపర్ లీక్‌లకు ప్రభుత్వ ఉదాసీనతే కారణమని పేర్కొన్నారు. అందుకే దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని మరోసారి డిమాండ్ చేశారు. తెలంగాణలోని హైదరాబాద్‌లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) ఆధ్వర్యంలో జరిగిన నిరసన వీడియోను జతచేస్తూ రాహుల్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు. అందులో రాహుల్ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు.

"లక్షలాది మంది యువకులు రోడ్లపైకి వచ్చినప్పుడు, 22 లక్షల మంది పిల్లల భవిష్యత్ ప్రమాదంలో పడినప్పుడు కూడా ప్రధాని మోదీ మౌనంగా ఉంటున్నారు. అంటే ఈ ప్రభుత్వం సమాధానం చెప్పడంపై కాకుండా, తప్పించుకోవడంపైనే దృష్టి పెట్టింది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసి, నీట్ వంటి పేపర్ లీక్?లను అరికట్టడానికి ఒక పటిష్టమైన వ్యవస్థ ఏర్పాటు చేసే వరకు మేము విశ్రమించం."

**పేపర్ లీక్ మాఫియా వర్ధిల్లుతోంది!**

నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు వినోద్ జాఖర్ ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు హైదరాబాద్‌లో పాదయాత్ర నిర్వహించారు. యువజన వ్యతిరేక విధానాలను అవలంబిస్తే ఊరుకునేది లేదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇక కాంగ్రెస్ పార్టీ కూడా ఈ సమస్యపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ షేర్ చేసిన వీడియోనే రీషేర్ చేసింది. నీట్ పేపర్ లీక్ అనేది లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌ను చీకట్లోకి నెట్టేసిందని పేర్కొంది.

"మోదీ ప్రభుత్వంలో పేపర్ లీక్ మాఫియా వర్ధిల్లుతోంది. కానీ బాధ్యత వహించాల్సినవారు మాత్రం కూర్చొని వేడుక చూస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో జరగుతున్న ఈ చలగాటాన్ని మేము ఎంత మాత్రం సహించం. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి."

**విద్యార్థుల కలలపై దాడి!**

నీట్ పేపర్ లీక్ సమస్యపై ఎన్ఎస్‌యూఐ తనదైన రీతిలో స్పందించింది. నీట్-యూజీ 2026 పేపర్ లీక్ అనేది '22 లక్షల మంది విద్యార్థుల కలలపై జరిగిన దాడి' అని అభివర్ణించింది. విద్యార్థుల భవిష్యత్‌తో చలగాటమాడడాన్ని ఇకపై సహించేది లేదని, ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది.

**రీ-నీట్**

మే 3న నిర్వహించిన నీట్-యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ అయ్యిందని మొదట్లో వార్తలు వచ్చాయి. దీనితో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఆ ఆరోపణలను పరిశీలించి, పేపర్ లీక్ అయినట్లు ధ్రువీకరించి మే 12న పరీక్షను రద్దు చేసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రధాన్ కూడా గెస్ పేపర్లు బయటకు వెళ్లాయని అంగీకరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించింది. మరోవైపు ధర్మేంద్ర ప్రధాన్ ఎన్‌టీఏ జవాబుదారీతనాన్ని సమర్థిస్తూనే, జూన్ 21న రీ-టెస్ట్ పెడతామని ప్రకటించారు. ఎలాంటి తప్పులు, అక్రమాలకు తావులేకుండా 100 శాతం పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. పేపర్ లీకేజీల వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో మరోసారి పేపర్ లీక్ లాంటివి జరగకుండా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూ) జీరో ట్రస్ట్ (ఎవరినీ నమ్మకూడదనే) విధానంతో ముందుకెళ్తోంది. కాగా, నీట్? పేపర్ లీక్ అయిన నేపథ్యంలో, ఈ పరీక్ష నిర్వహణ బాధ్యతలను ఎయిమ్స్-ఢిల్లీకి అప్పగించాలనే డిమాండ్లు కూడా వెల్లువెత్తాయి.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయని భారత విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. త్వరలోనే అమెరికా బృందం భారత్‌కు రాబోతోందని వెల్లడించారు. ఒప్పందంలోని కొన్ని అంశాలపై భారత్ అభ్యంతరం చెబుతోందని, 140 కోట్ల భారతీయుల ప్రయోజనాలే మాకు ముఖ్యమని చెప్పారు. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో కలిసి నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యానించారు. "రక్షణ, భద్రతా సహకారం విషయానికి వస్తే, 10 ఏళ్ల ప్రధాన రక్షణ భాగస్వామ్య ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం ఇటీవల పునరుద్ధరించాం. సమగ్రమైన జలాంతర్గత డొమైన్ అవగాహన రోడ్‌మ్యాప్‌పై కూడా సంతకాలు జరిగాయి. రక్షణ రంగంలో ముందుకు సాగే క్రమంలో 'మేక్ ఇన్ ఇండియా' విధానాన్ని, ఇటీవలి సంఘర్షణల నుంచి నేర్చుకున్న పాఠాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన ప్రాముఖ్యంపై చర్చించాము. ఆర్థిక రంగంలో పరస్పర, ఉభయ ప్రయోజనకరమైన వాణిజ్యానికి సంబంధించిన మధ్యంతర ఒప్పందం తుది ముసాయిదాను త్వరగా ఖరారు చేయడంపైనా మాట్లాడాము. 2025 ఫిబ్రవరిలో ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అవుతుంది. ఇటీవల మా బృందం వాషింగ్టన్‌లో పర్యటించగా, త్వరలోనే అమెరికన్ బృందం భారత్?ను సందర్శిస్తుందని మేము ఆశిస్తున్నాము. ఈ రోజు మేము ఇంధన సమస్యలపై కొంత సమయం చర్చించాము. 140 కోట్ల మంది ప్రజల అవసరాలను తీర్చడం మా ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. వారికి ఇంధనం అందుబాటులో సరసమైన ధరలకు లభించేలా చూడటమే మా ప్రధాన కర్తవ్యం. అందువల్ల, ఇటీవలి నెలల్లో మన ఇంధన వాణిజ్యం విస్తరించడాన్ని స్వాగతిస్తున్నాము."

**గల్ఫ్ సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించాం: రూబియో**

భారత్‌లో పర్యటించడం గర్వకారణమని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. భారత్, అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలని కొనియాడారు. ఉగ్రవాదంపై పోరులో భారత్, అమెరికా కలిసి నడుస్తాయని, రెండూ ఉగ్రవాదబాధిత దేశాలేనని చెప్పారు. ఇరుదేశాలు వ్యూహాత్మక భాగస్వాములని అన్నారు. గల్ఫ్ సంక్షోభం, రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై చర్చించామని వివరించారు. అమెరికా- భారత్ సంబంధాలు బలపడుతున్నాయని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికాకు అత్యంత ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వాముల్లో భారత్? ఒకటిగా ఉందని చెప్పారు. ఈ రెండు ప్రజాస్వామ్య దేశాల మధ్య సంబంధం సంప్రదాయ దౌత్య సంబంధాలకు అతీతమైనదని అభిప్రాయపడ్డారు. "మా వాణిజ్య ప్రతినిధి త్వరలోనే భారత్?కు వస్తారు. గత వారం భారతీయ ప్రతినిధి బృందం అమెరికాను సందర్శించింది. మేము అద్భుతమైన పురోగతిని సాధించాము. అమెరికా, భారత్? మధ్య కుదిరే వాణిజ్య ఒప్పందం సుదీర్ఘకాలం నిలిచి ఉండేలా, ఇరు పక్షాలకూ ప్రయోజనకరంగా సుస్థిరంగా ఉంటుందని నేను విశ్వసిస్తున్నాను. అంతేకాకుండా, మేము అనేక ఇతర రంగాల్లో కూడా మా సహకారాన్ని కొనసాగిస్తున్నాం. ఉదాహరణకు మా విదేశాంగ శాఖ ప్రతిపాదనను వెలువరించినప్పుడు దానికి మద్దతుగా చేరిన తొలి దేశాల్లో భారతదేశం ఒకటి." అని మార్కో రూబియో అన్నారు. మరోవైపు ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు మార్కో రూబియో. ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించి మరికొన్నిగంటల్లోనే ప్రపంచానికి ఒక 'శుభవార్త' అందే అవకాశం ఉందని చెప్పారు. ఈ అంశంపై ట్రంప్ ప్రకటన చేస్తారని తెలిపారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండకూడదనేది తమ లక్ష్యమని పునరుద్ఘాటించారు. హార్మూజ్ జలసంధిలో ఇరాన్ ఆధిపత్యాన్ని తప్పుపట్టారు. "ఇరాన్ పరిస్థితిపై, ఈ రోజు కాస్త ఆలస్యంగా ఈ అంశంపై మరికొన్ని వార్తలు వస్తాయని నేను భావిస్తున్నాను. దీనిపై మరిన్ని ప్రకటనలు చేయడానికి నేను అధ్యక్షుడు ట్రంప్‌కే వదిలేస్తున్నాను. కొంత పురోగతి సాధించాం. అది పూర్తిగా కాకపోయినా గణనీయమైన పురోగతి అని అనుకుంటున్నా. ఇక్కడ అంతిమ లక్ష్యం ఏంటంటే ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదు. అమెరికా అధ్యక్షుడిగా ఉన్నంత కాలం ఇరాన్ కచ్చితంగా అణ్వాయుధాన్ని కలిగి ఉండదని ట్రంప్ దీనిపై స్పష్టంగా ఉన్నారు. మరొక సమస్య హార్మూజ్ జలసంధికి సంబంధించింది. ఇది అంతర్జాతీయ జలమార్గం. దీనిపై ఇరాన్‌కు ఎలాంటి యాజమాన్య హక్కులు లేవు. వారు ఒక అంతర్జాతీయ జలమార్గాన్ని ఉపయోగించే వాణిజ్య నౌకలను నాశనం చేస్తామని బెదిరిస్తున్నారు. ట్రంప్ ప్రాధాన్యత ఏంటంటే, ఈ సమస్యలను పరిష్కరించడానికి ఒక దౌత్యపరమైన మార్గాన్ని కనుగొనడం. అధ్యక్షుడి ప్రాధాన్యం ఎప్పుడూ అదే విధంగా ఉంటుంది." అని మార్కో రూబియో అన్నారు.

## ఫాల్టా అసెంబ్లీ రీపోలింగ్.. బీజేపీ విజయం.. అభిషేక్ బెనర్జీ విమర్శలు

పశ్చిమ బెంగాల్‌లో మిగిలి ఉన్న మరో అసెంబ్లీ సీటును కూడా బీజేపీ దక్కించుకుంది. ఫాల్టా అసెంబ్లీ సీటుకు జరిగిన రీపోలింగ్‌లో బీజేపీ ఘన విజయం సాధించింది. బీజేపీ అభ్యర్థి దేవాన్షు పాండా 1,09,021 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఇది గతంలో టీఎంసీ కంచుకోట కావడం విశేషం. 2011 నుంచి ఇక్కడ వరుసగా టీఎంసీ గెలుస్తూ వచ్చింది. ఈ ఎన్నికల్లో టీఎంసీ అభ్యర్థి పోటీకి ముందే ఎన్నికనుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించారు. ఆదివారం వెలువడిన ఫలితాల్లో బీజేపీ అభ్యర్థి దేవాన్షుకు1,49,666 ఓట్లు వచ్చాయి. ఆ తర్వాత సీపీఎం అభ్యర్థి శంభు కుమ్లికి 40,645 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి అబ్దర్ రజాక్ మొల్లాకు 10,084 ఓట్లు పోలయ్యాయి. అయితే, టీఎంసీ అభ్యర్థి జహంగీర్ ఖాన్ పోటీ నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించినప్పటికీ.. ఆయనకు 7,783 ఓట్లు రావడం విశేషం. ఈ ఫలితంపై పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి స్పందించారు. ఈ ఫలితం స్వేచ్ఛాయుతంగా జరిగిన ఎన్నికలకు నిదర్శనం అన్నారు. ఫాల్టా నియోజకవర్గానికి ఏప్రిల్ 29నే మిగతా అసెంబ్లీలతో కలిసి ఎన్నిక జరిగింది. కానీ, అక్కడ తీవ్ర ఘర్షణలు, ఈవీఎంలలో అవకతవకల కారణంగా ఎన్నికను రద్దు చేసి, ఈ నెల 21న నిర్వహించారు. మొత్తం 285 పోలింగ్ స్టేషన్లలో ఈ ఎన్నిక జరిగింది. కేంద్ర బలగాల గట్టి భద్రత మధ్య ఈ రీపోలింగ్ జరిగింది. అయితే, పోటీకి ముందే తమ అభ్యర్థి తప్పుకోవడంపై టీఎంసీ నేత అభిషేక్ బెనర్జీ అభ్యంతరం వ్యక్తం చేశారు.

# ఇంధన సంక్షోభం వేళ గుడ్‌న్యూస్ రాజస్థాన్‌లో భారీగా బయటపడ్డ నేచురల్ గ్యాస్ నిల్వలు

ఇరాన్- అమెరికా మధ్య యుద్ధం కారణంగా ప్రపంచ వాణిజ్యానికి గుండెకాయ లాంటి హార్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన నేపథ్యంలో చమురు, గ్యాస్ సరఫరా నిలిచిపోయి ప్రపంచ దేశాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇప్పటికే భారత్‌లో వారం రోజుల వ్యవధిలో పెట్రోల్, డీజిల్ ధరలు మూడు సార్లు పెరిగాయి. అలాగే గ్యాస్ బుకింగ్, డెలివరీ విధానంలోనూ పలు మార్పులు సంభవించాయి. అయితే ఈ సంక్షోభ సమయంలో భారత్‌కు ఒక గుడ్‌న్యూస్. రాజస్థాన్‌లోని జైసల్మేర్ బేసిన్‌లోని దండేవాలా క్షేత్రం (ఫీల్డ్)లో సహజ వాయువు నిల్వలు భారీగా బయటపడ్డాయి. ప్రభుత్వ రంగ ఇంధన సంస్థ అయిన ఆయిల్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రాంతంలో గ్యాస్ నిల్వలు ఉన్న ఒక కొత్త పే జోన్‌ను విజయవంతంగా కనుగొంది. దీంతో దండేవాలా క్షేత్రం ద్వారా దేశం ఇంధన రంగంలో ఒక కీలకమైన పురోగతిని సాధించింది.

**ఆయిల్ ఇండియా లిమిటెడ్ ప్రకారం**

దండేవాలా క్షేత్రంలో తక్కువ లోతులో ఉండే సాను ఫార్మేషన్ అనే పొరలో తొలిసారిగా సహజవాయువు నిల్వలు ఉన్నట్లు ఆయిల్ ఇండియా లిమిటెడ్ సైంటిస్టులు గుర్తించారు. ప్రస్తుతం ఈ గ్యాస్ క్షేత్రం రోజుకు సగటున 25,000 స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజ వాయువును ఉత్పత్తి చేస్తోంది. ఈ ప్రాథమిక ఉత్పత్తి ఫలితాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయి. విస్తృతమైన పరీక్షలు, అభివృద్ధి కార్యకలాపాల తర్వాత సహజ వాయువు ఉత్పత్తి సామర్థ్యం మరింత పెరగొచ్చు. ఈ విజయం దేశ ఇంధన స్వయం సమృద్ధి దిశగా పడిన ఒక పెద్ద ముందడుగుగా ఇంధన రంగ నిపుణులు అభివర్ణించారు.



చమురు, గ్యాస్ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి భారత్ చాలా కాలంగా ప్రయత్నిస్తోందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో కొత్త దేశీయ సహజ వాయువు నిల్వలను కనుగొనడం, ఉత్పత్తిని ప్రారంభించడం ఇంధన భద్రతకు ఒక సానుకూల సంకేతంగా పనిచేస్తుందని కొనియాడారు. ఈ చొరవ దేశీయంగా సహజ వాయువు లభ్యతను పెంచడానికి, దిగుమతులపై చేసే వ్యయాన్ని తగ్గించడానికి సహాయపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ ఆవిష్కరణ రాజస్థాన్‌లో పెట్టుబడి, ఉపాధి అవకాశాలను పెంచుతుందని భావిస్తున్నారు.

**'దేశ ఇంధన రంగానికి దక్కిన విజయం'**

దండేవాలా క్షేత్రంలో నేచురల్ గ్యాస్ నిల్వలను ఆయిల్ ఇండియా లిమిటెడ్ కనుగొనడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ సంతోషం వ్యక్తం చేశారు. ఇది దేశ ఇంధన రంగానికి దక్కిన ఒక ముఖ్యమైన విజయంగా అభివర్ణించారు. ఈ క్రమంలో ఆయిల్ ఇండియా లిమిటెడ్ బృందాన్ని అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం ఇంధన భద్రత, స్వయం సమృద్ధి దిశగా నిరంతరం పురోగమిస్తోందని కొనియాడారు. దేశీయ ఇంధన స్వయం సమృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో ఇటువంటి ఆవిష్కరణలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. "దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయాలన్న భారత్ ప్రయత్నం రాజస్థాన్‌లో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోంది. ఆయిల్ ఇండియా లిమిటెడ్ దండేవాలా క్షేత్రంలో కొత్త గ్యాస్ నిల్వలున్న పే జోన్‌ను విజయవంతంగా కనుగొంది. ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వం, నాయకత్వంలో తక్కువ లోతులో ఉన్న సాను ఫార్మేషన్ నుంచి రోజుకు దాదాపు 25,000 స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజ వాయువు తొలిసారిగా విడుదల కావడం ఇంధన స్వయం సమృద్ధి దిశగా భారత్ సాగిస్తున్న ప్రయాణానికి మరింత ఊపునిస్తుంది. ఆయిల్ ఇండియా లిమిటెడ్ బృందం పట్టుదల, సాంకేతిక నైపుణ్యం, అచంచలమైన నిబద్ధతకు అభినందనలు" అని హర్దీప్ సింగ్ పూరీ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అధునాతన అన్వేషణ పద్ధతులు, సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడమే ఈ విజయానికి కారణమని ఆయిల్ ఇండియా లిమిటెడ్ స్పష్టం చేసింది. రాజస్థాన్‌లోని దండేవాలా క్షేత్రంలో సాధించిన ఈ చారిత్రక విజయానికి ప్రోత్సాహం, మద్దతు అందించిన కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి ధన్యవాదాలు తెలియజేసింది. ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు అనుగుణంగా నిరంతర అన్వేషణ ప్రయత్నాలు, సాంకేతిక నైపుణ్యంతో దేశీయ హైడ్రోకార్బన్ ఉత్పత్తిని పెంచడం ద్వారా దేశ ఇంధన భద్రతను పెంపొందించడానికి ఆయిల్ ఇండియా లిమిటెడ్ కట్టుబడి ఉందని పేర్కొంది.

# హ్యామ్ రోడ్లకు గ్రీన్ సిగ్నల్



-మొదటిపేజీ తరువాయి

భావిస్తున్నారు. హ్యామ్ టెండర్లకు సంబంధించిన ఫైనాన్షియల్ బిడ్‌లను ఇటీవల అధికారులు తెరిచినప్పుడు పలువురు గుత్తేదారులు అంచనా వ్యయాన్ని మించి ధరలను కోట్ చేసినట్లు తెలిసింది. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కఠినంగా స్పందించినట్లు సమాచారం. ప్రాజెక్టుల వ్యయం 5 శాతానికి మించి పెరగకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. దీంతో అధికారులు మరోసారి నివేదికల్లో మార్పులు చేసి మంత్రివర్గం ముందు సమర్పించారు. ప్రభుత్వం ప్రజాధనాన్ని ఆదా చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఈ నిర్ణయం సూచిస్తోంది.

**గుత్తేదారులకు ప్రభుత్వ మద్దతు**

హ్యామ్ మోడల్‌లో గుత్తేదారులు తమ వాటాగా 60 శాతం పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వారికి కొన్ని ఆర్థిక సడలింపులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గుత్తేదారుల వాటాపై వర్తించే జీఎస్టీకి ప్రభుత్వం మినహాయింపు ఇవ్వాలని నిర్ణయించింది. దాదాపు 9.30 శాతం మేర జీఎస్టీ మొత్తాన్ని రీయింబర్స్ చేయనున్నట్లు సమాచారం. అలాగే రహదారుల నిర్వహణలో భాగంగా అవసరమయ్యే పెట్రోలింగ్, అంబులెన్స్ వాహనాల ఖర్చు సుమారు 4.46 శాతం వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఇకపై ఈ వాహనాలను ప్రభుత్వమే సమకూర్చాలని నిర్ణయించారు. ఈ చర్యల వల్ల గుత్తేదారులపై ఆర్థిక భారం తగ్గి, అదనపు కోట్ 5 శాతంలోపే ఉండేలా అవకాశం ఏర్పడనుంది.

**సిద్దిపేటలో అత్యధిక ఎక్సెస్**

ఆర్అండ్‌బీ శాఖ టెండర్లలో వచ్చిన అదనపు కోట్‌ల వివరాలను కూడా అధికారులు మంత్రివర్గం ముందు ఉంచారు. అందులో అత్యధికంగా సిద్దిపేట జిల్లాలో కీస్టోన్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 75 శాతం అదనపు కోట్ చేసినట్లు సమాచారం. మరోవైపు అత్యల్పంగా ఖమ్మం-2 ప్యాకేజీలో మేఘా సంస్థ 14.40 శాతం మాత్రమే కోట్ చేసినట్లు తెలిసింది. ఈ తేడాలు ప్రాజెక్టు వ్యయాలపై చర్చకు దారి తీశాయి.

**గ్రామీణ రహదారులకూ ప్రాధాన్యం**

కేవలం ప్రధాన రహదారులకే కాకుండా గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధిపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తొలి దశలో 2,162 గ్రామాల్లోని రహదారులను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. మొత్తం 7,450 కిలోమీటర్ల మేర 17 ప్యాకేజీలుగా పనులు చేపట్టేందుకు మంత్రిమండలి అనుమతులు ఇచ్చింది. వెంటనే పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి.

**జూన్ 2న శంకుస్థాపనకు సిద్ధం**

రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే రాష్ట్రంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానం మరింత బలపడే అవకాశం ఉంది.

# ఔటర్ చుట్టూ 10 ఫార్మా విలేజ్‌లు ఐదేళ్లలో 5 లక్షల కొత్త ఉద్యోగాలు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2030 నాటికి ఐదు ప్రపంచ శ్రేణి లైఫ్ సైన్సెస్ సెంటర్లలో ఒకటిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయనుంది. ఫలితంగా ఈ రంగంలో రానున్న ఐదేళ్ల కాలంలో కొత్త ఉద్యోగాలు కల్పించే తెలంగాణ నెక్స్ట్?జెన్ లైఫ్ సైన్సెస్ విధానాన్ని రాష్ట్ర కేబినెట్ ఆమోదించింది. గ్రీన్ ఫార్మాసిటీలను ఏర్పాటు చేయడంతో పాటు వికేంద్రీకరణ, రీసెర్చ్ అండ్ డెవలప్?మెంట్, తయారీ, సేవలు, నూతన ఆవిష్కరణలు, సమగ్ర, సమతౌల్యంతో కూడిన పారిశ్రామిక అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రంలో చేయననట్లుగా సమాచారం. 2026-2030 మధ్య కనీసం 25 బిలియన్ అమెరికా డాలర్ల పెట్టుబడులను ఆకర్షించేవిదంగా లక్ష్యాన్ని పెట్టుకుంది. లైఫ్ సైన్సెస్ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా తెలంగాణ రాట్ర్టాన్ని నిలబెట్టేందుకు ఈ విధానాన్ని సిద్ధం చేసింది. సమతుల, వికేంద్రీకృత, సమగ్ర పారిశ్రామికాభివృద్ధి కోసం ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ(ఓఆర్?ఆర్?) 1,000 నుంచి 3,000 ఎకరాల విస్తీర్ణంలో 10 ఫార్మా విలేజ్‌లను అభివృద్ధి చేయనుంది. క్లినికల్ పరిశోధనలు, డయాగ్నస్టిక్స్, మెడికల్ ఆరోగ్య సంరక్షణ అందించేవిధంగా, ప్రపంచస్థాయి మౌలిక వసతుల అభివృద్ధికి ఈ విధానం ఎంతగానో తోడ్పడుతుంది. తెలంగాణ లైఫ్ సైన్సెస్ స్కూల్ నైపుణ్య శిక్షణ(స్కిల్ ట్రైనింగ్) కల్పించడం ద్వారా అవసరమైన మానవ వనరులను సిద్ధం చేయనుంది. అంకుర సంస్థలు, పరిశోధనలకు అవసరమైన పెట్టుబడులకు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ) కింద తొలుత రూ.100 కోట్లతో లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తుంది. భవిష్యత్?లో రూ.1,000 కోట్లకు పెంచనుంది. లైఫ్ సైన్సెస్, ఫార్మా, బయోటెక్నాలజీ, వ్యాక్సిన్, వైద్యపరికరాలకు సంబంధించిన రంగాలకు తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉంది.

**అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు :**

రీసెర్చ్ అండ్ డెవలప్?మెంట్ యూనిట్లను పారిశ్రామిక సంస్థలుగా వర్గీకరించి, తయారీ యూనిట్లతో సమానంగా ఆర్థిక, ఆర్థికేతర ప్రోత్సాహకాలు అందించనుందనున్నట్లుగా సమాచారం. తద్వారా మరిన్ని అత్యాధునిక పరిశోధనలు, ఆవిష్కరణలు కార్యకలాపాలను ప్రోత్సహించి లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ స్థానం బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉంది. బయలాజిక్స్, ఫ్రాంటియర్ ఆర్అండ్‌డీ, ఆధునిక తయారీ, సెల్ అండ్ జీన్ చికిత్స, బయోసెమిలర్స్, ఎంఆర్ఎన్ఏ ప్లాట్‌ఫాం, సీఆర్ఐఎస్ పీఆర్ టెక్నాలజీ, యాంటీబాడీ డ్రగ్ కాంజుగేట్స్, ఒలిగోన్యూక్లియోటైడ్స్, పెప్టైడ్స్, ప్రెసిషన్‌తో పాటు తదుపరి తరం టెక్నాలజీలు, ప్లాట్‌ఫాంలను అభివృద్ధి చేస్తుంది. క్లినికల్ పరిశోధన పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా అది రోగనిర్ధారిత క్లినికల్ రిజిస్ట్రీలు, క్లినికల్ ఇన్నోవేషన్ శాండ్‌బాక్స్‌ను అభివృద్ధి చేస్తుంది.

**జీవోన్ వ్యాలీ విస్తరణ**

గ్రీన్ ఫార్మాసిటీని ఏర్పాటు చేసేందుకు కృషి. వ్యర్థాలను బయటకు పంపించే పరిస్థితి లేకుండా జీరో లిక్విడ్ డిశ్చార్జి (జెడ్ఎల్‌డీ) అమలయ్యేవిధంగా సుస్థిరమైన, సమగ్ర పారిశ్రామిక క్లస్టర్లు, సెంట్రల్ వేస్ట్ మేనేజ్ మెంట్ సిస్టమ్, ఇంధన వ్యవస్థలతో నెట్‌జీరో పద్ధతి అమలు చేస్తుంది. జీనోమ్‌వ్యాలీని 300 ఎకరాల వరకు విస్తరించేందుకు చర్యలు వైద్యపరికరాలు, డయాగ్నస్టిక్స్‌లో పరిశోధనలు, తయారీకి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన, ప్లగ్ అండ్ ప్లే సదుపాయాలతో వైద్యపరికరాల సెంటర్?ను విస్తరించనుంది. భద్రతా నియమాలకు లోబడే లైఫ్ సైన్సెస్ సెంటర్లలో 24 గంటల కార్యకలాపాలకు అనుమతిస్తుంది. నిర్దిష్ట సమయంలోగా ప్రతిపాదనలకు ఆమోదం, డీమ్డ్ ఆమోదాలతో అనుమతులకు టీజీ-ఐపాస్ పద్ధతిని ప్రభుత్వం అమలు చేస్తుంది. కేంద్ర అనుమతి సంస్థలతో సంప్రదింపులు చేసేందుకు కూడా ఓ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయనున్నట్లుగా తెలిసింది. అర్హత కలిగినటువంటి ఆర్థిక ప్రోత్సాహకాలును అందించనున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరక స్టాంపుడ్యూటీ మినహాయింపు, మూలధన పెట్టుబడి రాయితీలు, విద్యుత్తు సబ్సిడీలు, భూమి వ్యయం, రాష్ట్ర వస్తుసేవల పన్నుల తిరిగి చెల్లింపులు, భూమి బదిలీ ఛార్జీల మినహాయింపులను ఈ విధానంలో చేర్చింది.

# మరో మూడు రోజులు తీవ్ర వడగాలులు

**హైదరాబాద్:** రాష్ట్రంలో మరో మూడు రోజులపాటు వడగాలుల తీవ్రత ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రస్తుతం రాష్ట్రంలో సాధారణంక కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా... దీనికితోడు వడగాలులతో ప్రజలు అక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈనెల 26 వరకు కుమ్రంభీం ఆసిఫాబాద్ మంచి ర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, అయశంకర్ భూపాలపల్లి, ములుగు, నల్లగొండ, సూర్యాపేట, మహబూబా బాద్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి,హైదరాబాద్ జిల్లాల్లో త్రీవ వడగాలుల ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ చెరిపింది. ఈ మేరకు ఈ జిల్లాలకు ఆరెంజె అలర్ట్ జారీ చేసింది. రాత్రిపూట కూడా కనిష్ట ఉష్ణోగ్రతలు దాదాపు 30 డిగ్రీల మేర ఉంటాయని వివరించింది. శని వారం రాష్ట్రంలో అత్యవరంగా ధర్మపురి మండలం బుద్ధిశపల్లిలో 48.3 డిగ్రీల సెల్సియస్ ఇష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రం. లోని ప్రధాన నగరాల్లో ఉష్ణోగ్రతలు చురుకుగా నైరుతి రుతుపవనాలు నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులు శీలిస్తే గరిష్ఠ ఉష్ణోగ్రత అమ్మంలో 44.8 డిగ్రీలుగా నమోదైంది. మరో రెండ్రోజుల్లో నైరుతి రుతుపవనాలు ఆగ్నేయ అరేబియా సముద్రంలోని దాదాపు అన్ని ప్రాంతాలు, కొమరిన్ ప్రాంతం, నైరుతి, ఆగ్నేయ బంగాళాఖాతం, అండమాన్ సముద్రంలోని మిగిలిన భాగాలు, తూర్పు-మధ్య బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలలోకి విస్తరించమన్నాయి. ఈనెల 26న కేరళలోకి ప్రవేశించేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు వాతా వరణ శాఖ తెలిపింది. నైరుతి బిహార్, దాని పరిసరాల్లో ఏర్పడిన ఉపరితల చక్ర వాహత ఆవర్తనం శనివారం జార్ఖండ్ ఉత్తర రత్తీస్ గఢ్, ఒడిశాల మీదుగా ఉత్తర కోస్తా ఆంధ్ర తీరం వరకు కొనసాగుతోంది. ఇది సముద్ర మట్టం నుంచి సగటున 0.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోంది. అది, సోమవారాల్లో రాష్ట్రంలోని తూర్పు ఉత్తర జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్గాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వివరించింది.



## అకాల వర్షాలతో రైతులు ఆందోళన చెందవద్దు

**హైదరాబాద్ :** ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను పౌర సరఫరాలు, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోళ్లపై ఆదివారం హైదరాబాద్‌లో సహచర మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. రైతులకు చెల్లింపుల పురోగతిపై ప్రత్యేకంగా చర్చించారు. తాలు, తరుగు పేరుతో కోతలు వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతుకు నష్టం చేసే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించదన్నారు. కాంటా కోసం వేచి ఉన్న 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించాలని స్పష్టం చేశారు. అకాల వర్షాలతో ఆందోళన చెందవద్దని.. తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయకుంటే.. మిల్లర్లు, కొనుగోలు సిబ్బందిపై కఠిన చర్యల తప్పవని హెచ్చరించారు.

రైతుల్లో గందరగోళం సృష్టించవద్దంటూ అధికారులను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. ఖరీఫ్, రబీ కలిపి రైతులకు రూ.45 వేల కోట్లు చెల్లింపులు చేశామన్నారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 8,575 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని గణాంకాలతో సహా ఆయన వివరించారు. ఈసారి మొత్తం 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం నిర్దేశించుకుందని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రూ.8,749 కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. రాష్ట్రంలో 21 కోట్ల గన్నీ బ్యాగులు సిద్ధంగా ఉన్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గన్నీ బ్యాగుల కొరత అంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని కొట్టి పారేశారు. హమాలీల కొరతతో కొంత జాప్యం జరిగిందన్నారు. రబీ సీజన్‌లో రికార్డు స్థాయిలో 141 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి జరిగిందని వివరించారు. కేంద్రం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నులే కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. మిగిలిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల పనితీరుపై జిల్లా వారీగా సమీక్షించారు. ధాన్యం రవాణా, గోదాముల నిల్వ సామర్థ్యంపై కూడా ఆయన సమీక్షించారు. మహిళా సంక్షేమ కార్యక్రమాల కార్యాచరణపై కూడా ఈ సందర్భంగా చర్చించారు. ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక అమలుపై సమన్వయంతో కలిసి పని చేయాలని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## వారికి మాత్రమే టికెట్లు ఇస్తాం



తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. జూన్ 2 ఆవిర్భావ దినోత్సవ వేళ.. రేవంత్ ప్రభుత్వం కొత్త పథకాలు.. నిర్ణయాలు అమలు చేసేందుకు సిద్దమైంది. రేవంత్ ప్రభుత్వం లక్ష్యంగా బీఆర్ఎస్ రాజకీయంగా కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. త్వరలో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో.. అటు బీజేపీ సైతం రాజకీయంగా కీలక అడుగులు వేస్తోంది. ఇదే సమయంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తి కరంగా మారాయి.

వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా తెలంగాణలో మూడు ప్రధాన రాజకీయ పార్టీలు కొత్త వ్యూహాలు సిద్ధం చేస్తున్నాయి. ప్రభుత్వం పైన వ్యతిరేకత ఎక్కువగా ఉందని.. తిరిగి తామే అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే, 2034 ఎన్నికల వరకు తానే సీఎం గా ఉంటానని రేవంత్ పదే పదే చెబుతున్నారు. అటు బీజేపీ నేతలు సైతం ప్రజలు తమతో నే ఉన్నారని చెబుతున్నారు. ఈ సమయంలోనే కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. నాయకుల చుట్టూ తిరిగే వాళ్లకు కాదు.. ప్రజల చుట్టూ తిరిగే నాయకులకు టికెట్లు ఇస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. అంబర్‌పేట్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ ఎవరికీ కూడా పలానా వారికి టిక్కెట్లు ఇస్తామని వాగ్ధానాలు చేయలేమని... ఎవరు ఎక్కువ ఉరుకుతరో.. ఎవరెక్కువ తండ్లాడుతరో.. ఎవరు ప్రజా సమస్యల విషయంలో ఎక్కువ పోరాటం చేస్తరో.. ఎవరో కార్యక్షేత్రంలో గట్టిగా మెంబర్ షిప్ చేస్తరో.. ఎవరైతే గట్టిగా ప్రజల కోసం నిలబడ తారో వారికే సీట్లు ఇస్తామని తేల్చి చెప్పారు.

**వారికి మాత్రమే టికెట్లు ఇస్తాం**

2023 ఎన్నికల్లో సీట్ల విషయంలో చోటు చేసుకున్న పొరపాట్లతో ఈ సారి బీఆర్ఎస్ ముందస్తుగా నే అప్రమత్తం అవుతోంది. ఎవరికీ సీట్ల విషయంలో ముందస్తు హామీలు... సిట్టింగ్ ల విషయం లోనూ క్షేత్ర స్థాయి పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించాలని డిసైడ్ అయింది. అందులో భాగంగానే.. ఎవరుపార్టీ కోసం నిలబడ్డరో.. కేవలం ఎమ్మెల్యే గారి చుట్టూ పెద్ద నాయకుల చుట్టూ తిరిగే వాళ్లకు కాదు.. ప్రజల చుట్టూ తిరిగే నాయకులకు సర్వేల ఆధారంగానే టికెట్లు ఇస్తామని కేటీఆర్ తేల్చి చెప్పారు. పార్టీ పరంగా, ప్రజల పరంగా ఎవరికి పరపతి ఉన్నది. ప్రజలకు ఎవరి మంచి పేరున్నది. ఇవన్నీ చూసుకొని వారికే టిక్కెట్లు ఇవ్వడం జరుగుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. దీంతో.. సీట్ల విషయంలో ముందస్తుగానే ఎవరూ ఆశలు పెట్టుకోవద్దని.. పూర్తి స్థాయి సమాచారంతో సర్వేల ద్వారా ఎవరు గెలుస్తారో వారికే సీటు ఉంటుందని కేటీఆర్ తేల్చి చెప్పారు.

## వివాహేతర బంధానికి అడ్డుగా ఉన్న భర్త ప్రియుడితో కలిసి హతమార్చి పూడ్చిపెట్టిన భార్య



వివాహేతర సంబంధం నేపథ్యంలో ఓ మహిళ తన భర్తను హత్య చేసిన ఘటన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గంగాపురం గ్రామానికి చెందిన ముత్యంరెడ్డి కల్పన దంపతులు ఉండేవారు. భార్య ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పని చేస్తోంది. మానూర్‌కు చెందిన చింటుతో కల్పన వివాహేతర సంబంధం కొనసాగుతున్నట్లు సమాచారం. వివాహేతర సంబంధానికి భర్త అడ్డొస్తున్నాడని భావించిన భార్య ప్రియుడితో కలిసి చింటును హత్య చేసింది. మృతదేహాన్ని జేసీబీతో గొయ్యి తీసి పూడ్చిపెట్టింది. తొమ్మిది రోజులుగా భర్త కనబడట్లేదని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే దర్యాప్తులో కల్పనను విచారించగా తమ బంధానికి అడ్డుగా ఉన్నాడనే నెపంతో ముత్యంరెడ్డిని హత్య చేసినట్లు విచారణలో తేలింది.

# సంపాదకీయం


## మతాలన్నీ సనాతనం వైపే!

సమాజంలో సామరస్యం సాధించాలంటే మతాల మధ్య కృత్రిమమైన అగాధాలను పూడ్చుకోవడం అవసరం. ఈ ఆలోచనలో భాగంగా ఈ రచయిత ఇక్కడ ఒక ప్రతిపాదన చేయదలుచుకున్నాడు. ప్రతిపాదనే సుమా! భాషలో రెండు ధోరణులు వున్నాయి. కొన్ని పదాలు తమ అసలైన అర్థంతోనే చెలామణిలో వుంటాయి. వీటిని 'ధాత్వర్థం' అనవచ్చు. మరికొన్ని పదాలు అసలైన అర్థాన్ని విడిచి మరో అర్థంలో చెలామణిలో వుంటాయి. వీటిని 'రూఢ్యర్థం' అనవచ్చు. ఉదాహరణకు 'అన్నం' అనే పదానికి 'తినుట' అనేది ధాత్వర్థం. కానీ ఈ అర్థం వాడుకలో లేదు. బియ్యమును వండివార్చినదే అన్నము అన్నది రూఢ్యర్థం. మతపారిభాషిక పదాలను గుర్తిస్తే చాలా పదాలు వాడుకలో అర్థభ్రంశమైనవి. అనగా వాటి అసలు అర్థం కోల్పోయి అపభ్రంశమైన అర్థాలతో చెలామణి అయ్యేవి. 'సనాతన ధర్మం' అనే పదం అట్లాంటిదే. సనాతన ధర్మానికి వున్న అసలైన అర్థం నుండి భారతీయులు చాలా దూరం వచ్చేసినారు. ఒక రాజకీయ పార్టీ సనాతన ధర్మాన్ని హైజాక్ చేసింది. వర్ణాశ్రమ ధర్మాలు ఆపాదించి, బ్రాహ్మణులు దానిని మతపరం చేసినారు. తమిళనాడులో డీఎంకే వంటి పార్టీలు సనాతన ధర్మాన్ని కులపరం చేసినాయి. ఒకసారి సనాతన ధర్మానికి ఏర్పడిన పెడర్థాలు పక్కకుపెట్టి పరిశీలన చేద్దాం. 'సనా' అంటే సృష్టికి పూర్వం వున్నది అని అర్థం. ధర్మం అంటే దానిని చేరుకునే మార్గం. సనాతన ధర్మం అంటే-- 'ఎప్పటినుండో వుంటూ, వర్తమానంలో కొనసాగుతూ, భవిష్యత్తులో కూడా కొనసాగేది' అని అర్థం. అనగా, ఈ ప్రపంచంలో 'నేను' అనే అస్తిత్వం ఒకటి ఏర్పడక ముందు, దానికి ఆధారమైన మూలసత్యం! మరింత స్పష్టత కోసం ఆధునిక విజ్ఞానశాస్త్రం ప్రకారం కూడా నిర్వచించుకోవలసిన అవసరం వుంది. విశ్వమంతా విద్యుత్ తరంగాలు వ్యాపించి వున్నాయని అంటారు శాస్త్రవేత్తలు. ఇవే ఎలక్ట్రాన్స్, న్యూట్రాన్స్, ప్రోటాన్స్. అదనంగా ఇంకా ఏవైనా తరంగాలు కూడా వుండి వుండవచ్చు. ఈ విద్యుత్ తరంగాల శక్తే ప్రపంచం అంతా ఆవరించి వున్నదని చెబుతారు. కానీ ఈ శక్తితరంగాలకు తనదైన అస్తిత్వం వున్నట్లు సైన్స్ చెప్పదు. ఈ శక్తి అస్తిత్వానికే ఒక 'ూబ్శీవ్ఱఅష ఎఱఙఱఅవ ఖష్ఱశీఅ' వుంది అని చెబుతారు భారతీయ యోగులు. ఈ ఆటోమెటిక్ డివైన్ యాక్షనే ప్రకృతి నియమాలకు అతీతంగా పనిచేయగలదని అనేక దృష్టాంతాలు వున్నాయి. ఈ విశ్వశక్తి సృష్టికి పూర్వం వున్న సత్యమే! సృష్టికి పూర్వం అంటే 'నేను' అనే అస్తిత్వం రూపు తీసుకోకముందు అని కూడా అనుకోవచ్చు. హిందూ, క్రిస్టియన్, ఇస్లాం, జైనం, బౌద్ధం అన్ని మతాల్లోనూ ఈ సనాతనమే వుంటుంది. ధర్మం అంటే ఈ సనాతన సత్యాన్ని చేరుకునే మార్గమే! ఈ మార్గాన్నే మతం అని కూడా అంటాం. సనాతనం స్పృహ లేకుండా ఏ మతమూ వుండటానికి వీలులేదు. ఈ లెక్కన సనాతన సత్యానికి అన్ని మతాలూ శాఖలే! వీటిలో హిందూమతం అతి ప్రాచీన శాఖ అయివుండడానికి అవకాశం వుంది. ఈ ప్రాచీన మతపు ఆనవాళ్లు ఇప్పటికీ వివిధ దేశాల చారిత్రక తవ్వకాలలో బయటపడుతూనే వున్నాయి. సనాతనం దృష్ట్యా సర్వమతాలూ సోదర మతాలే అని గుర్తించవలసిన అవసరం కూడా వుంది. ఫలానా మతమే ప్రపంచ మతం కావాలనే వెర్రివిశ్వాసాన్ని విడిచిపెట్టవలె. పలుమతాల సమాజాన్ని స్వాగతించవలె. విదేశీ మతాలు మతపరంగా కంటే జాతి పరంగా మూలాలు వెదుక్కోవడం వివేకవంతమైన చర్య. అరబ్బులు అఫ్ఘాన్ మీద దాడి చేయడంతో భారతదేశంలో ముస్లింల చరిత్ర మొదలవుతుంది. ముస్లింలది పదమూడు వందల ఏళ్ల చరిత్ర. పోర్చుగీసు క్రిస్టియన్లు కాలికట్, గోవాల మీద దాడి చేయడంతో భారతదేశంలో క్రిస్టియన్ల చరిత్ర మొదలవుతుంది. క్రిస్టియన్లది ఐదు వందల సంవత్సరాల చరిత్ర. హిందువుల చరిత్ర ఎన్ని ఏండ్లది? ఎన్ని వేల సంవత్సరాల నాటిది? హిందూమత చారిత్రక కాలంతో పోల్చినపుడు ఈ విదేశీ మతాల చారిత్రక కాలాలు కురచగానే వుంటాయి. ఈ కురచదనం ఈ నేలమీద వాటి వారసత్వాలను ప్రశ్నించే అవకాశం లేకపోలేదు. ఇవే విదేశీ మతాలు కేవలం తమ మతంతో మాత్రమే కాకుండా, ఇక్కడి తమ జాతి (ద్రవిడ)తోనూ, తమ మతంలో అంతర్లీనంగా వున్న సనాతనంతోనూ ఐడెంటిఫై అయినపుడు మాత్రమే వారు ఈ నేల వారసత్వాన్ని మరింత స్వేచ్ఛగా అనుభవించగలరు. సనాతనం మాదిరే అపభ్రంశ అర్థాలకు లోబడిన మతపారిభాషిక పదాలు విదేశీ మతాలలో కూడా వున్నాయి. 'నేను, నా తండ్రి ఒక్కటే' అనే వాక్యంలోని అద్వైత స్పృహను క్రిస్టియన్ మతం కోల్పోయింది. 'జిహాద్ అంటే ఆధ్యాత్మిక శక్తితో కనెక్టివిటీ కోసం మానవుడు తనతో తాను చేసే పోరాటం' అని చెబుతారు. కానీ మధ్యయుగాలలోగానీ, ఆధునిక కాలంలోగానీ జిహాద్ పోషిస్తున్న పాత్ర ఎటువంటిదో మనకు అవగతమే. హిందూమతంలోనూ- గుణకర్మలతో ఏర్పడిన వర్ణభేదాన్ని జన్మతో ముడిపెట్టిన మనువాదమూ మనకు తెలుసు. బ్రహ్మను తెలిసినవాడే బ్రాహ్మణుడు అన్న అర్థం పోయి, బ్రాహ్మణ్యం ఒక కులంగా స్థిరపడిన క్రమం కూడా తెలుసు. హిందూమతం సుదీర్ఘ చరిత్రకు, అన్యదేశీ మతాల పరిమిత చరిత్రలకు మధ్య వున్న అగాధాన్ని తగ్గించుకోవలసిన అవసరాన్ని మైనారిటీలు గుర్తించవలె. ఇందుకు దక్కన్ సంస్కృతి వలె మత సంస్కృతులు అన్నీ సమ్మేళనం పొందవలె. పాకిస్తాన్ దేశం తన సంస్కృతి పరంగా చేసిన పొరబాటులను ఇక్కడి ముస్లింలు చేయరని ఆశిద్దాం. పాకిస్తాన్ ముస్లింలు టర్కీ సంస్కృతినో, అరబ్బు సంస్కృతినో సొంతం చేసుకోబోయి చతికిలబడిన సాంస్కృతిక దివాళాకోరుతనాన్ని ఇక్కడి ముస్లిములు మరువరాదు. వారు పుట్టిపెరిగిన ఈ నేల, ఈ జాతి, ఈ రక్తం (డీఎన్ఏ) మీదుగా నిర్మాణం అయిన దేశీయ సంస్కృతిని సొంతం చేసుకోవలె. భారతీయ ముస్లిములుగా ప్రపంచ ముస్లింలలో తమ విశిష్టతను చాటుకోవలె. మనువాదం, బ్రాహ్మణాధిక్యాలను విమర్శించినంత కాలం విమర్శించినాము. ప్రస్తుతం బ్రాహ్మణాధిపత్యం లేని శూద్రుల హైందవంతో మన జాతీయ ఆసక్తులకు కొత్త రూపం ఇద్దాం. దర్గాలో, చర్చిలో, దేవాలయంలో... ఆవరణలు వేరువేరు. భక్తి ఒక్కటే! భగవంతుడు ఒక్కడే! సనాతన ధర్మమూ ఒక్కటే..! ఏ ఒక్క మతమూ దేవుడు కాదు. దేవుడు నుంచే మతం పుట్టింది కానీ, మతం నుంచీ దేవుడు పుట్టలేదు. అన్ని మతాలూ సనాతనాన్ని బోధించేవే. ఆ కాలాతీత సత్యాన్ని చేరుకోవడానికి మార్గం చూపేవే. హిందూ, క్రిస్టియన్, ఇస్లాం, జైనం, బౌద్ధం, జొరాస్ట్రియన్.. అన్ని మతాల లక్ష్యం ఈ సనాతన మార్గాన్ని చేరుకోవడమే! మతస్తులు అందరూ, మతానికి అతీతమైన ఆధ్యాత్మికతలో ఏకత్వం పొందవలె! అన్నీ సోదర మతాలే అని నమ్మినపుడు వాటి తల్లివేరు సనాతనం అనే ఏకైక సత్యంలోనే నాటుకున్నదని అర్థం చేసుకున్నపుడు మతాల మధ్య ఆధిపత్య వారసత్వాలు వుండవు. మతం కంటే జాతి వారసత్వము, జాతి కంటే సనాతనం నుండి దఖలు పడిన అనంత వారసత్వము సాధించుకోగలిగిన మహత్వాలు!

# అవును.. మేము పరాన్న జీవులమే!

'నా ఆశలన్నీ యువతపైనే ఉన్నాయి. ఆధునిక యువత నుంచే నా అనుచరులు వస్తారు. వారు సింహాల్లాగా పనిచేసి దేశంలోని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తారు' అని ఈ దేశ యువతను ఉద్దేశించి స్వామి వివేకానందుడు చెప్పిన మాటలివి. 'దేశంలోని కొందరు నిరుద్యోగులు సోషల్‌మీడియా, ఆర్టీఐ కార్యకర్తల ముసుగులో వ్యవస్థలపై దాడి చేస్తూ సమాజానికి బొద్దింకలు/పరాన్నజీవుల్లా మారుతున్నారు' అని ఇటీవల కాలంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలివి. భారతీయ రాజకీయాలు ఎప్పుడూ సంచలనాలకు, ఆసక్తికరమైన మలుపులకు నిలయం. అయితే, ప్రస్తుత డిజిటల్ యుగంలో రాజకీయాలను విశ్లేషించే విధానం పూర్తిగా మారిపోయింది. గతంలో తీవ్రమైన చర్చలు, సంపాదకీయాలు, వీధిపోరాటాల ద్వారా సాగిన రాజకీయ నిరసన నేడు సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతున్నది. మీమ్స్, పొలిటికల్ సెటైర్ల రూపంలో సాగుతున్నది. ఈ క్రమంలో జెన్-జీ యువత సృష్టించిన సరికొత్త వ్యంగ్యాస్త్రమే 'కాక్రోచ్ జనతా పార్టీ'. ఇది నిజమైన రాజకీయ పార్టీ కాకపోయినా ప్రస్తుత రాజకీయ వ్యవస్థలోని లోపాలను, నాయకుల అవకాశవాదాన్ని ఎండగట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి యువతను బొద్దింకలతో, పరాన్నజీవులతో పోల్చడం వల్లే జెన్‌జీ గొంతెత్తటం విశేషం.

సుమారు 147 కోట్ల ఈ దేశ జనాభాలో 65శాతానికి పైగా జనాభా 35ఏండ్ల లోపు ఉన్నవారే. అంటే ప్రపంచంలోనే అత్యధిక యువతను కలిగిన దేశమిది. ఈ దేశ భవిష్యత్తును పరాన్నజీవులతో పోల్చడం వెనుక అంతర్యమేమిటో కానీ దానికి పర్యవసానం మాత్రం ప్రస్తుతం చూస్తున్నదే. అపారమైన శక్తి కలిగిన ఈ దేశ యువతను అవమానిస్తుంటే.. అభిజీత్ దీప్కే సామాజిక మాధ్యమాల వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటు కు గత శనివారం శ్రీకారం చుట్టారు. ఏర్పాటు చేసిన కొన్ని గంటల్లోనే ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలోవర్స్ సంఖ్య పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌లకంటే కూడా 1.6 కోట్ల ఫాలోవర్స్‌తో దేశంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించింది. భూమిపై అణుబాంబు దాడి జరిగినా, తీవ్రమైన విపత్తులు వచ్చినా తట్టుకుని జీవించగలిగే ఏకైక జీవి బొద్దింక. ఎంతటి కఠిన పరిస్థితుల్లోనైనా అది తన ఉనికిని కాపాడుకుంటుంది. డిజిటల్ క్రియేటర్లు ఈ వైజ్ఞానిక సత్యాన్ని భారతీయ రాజకీయ నాయకులకు అన్వయించారు. దేశంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఏ సిద్ధాంతం గెలిచినా.. కొందరు నాయకులు మాత్రం తమ పదవులను, ఉనికిని కాపాడుకోవటానికి రాత్రికి రాత్రే అధికార పార్టీలోకి మారిపోతుంటారు. సిద్ధాంతాలు, విలువలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ అధికారంలో కొనసాగే అవకాశవాద,




ఫిరాయింపు నాయకులను బొద్దింకలతో పోలుస్తూ సృష్టించిన పేరే ఈ కాక్రోచ్ జనతా పార్టీ. తమకంటూ ఓ మ్యానిఫెస్టో కూడా ప్రకటించడం విశేషం. మన దేశ యువతరం ఆలోచనలు ఎంత ఉన్నతంగా ఆలోచనాత్మకంగా ఉన్నాయ నేదానికి సాక్ష్యమే వారు ప్రకటించిన మ్యానిఫెస్టోలోని పలు అంశాలు. వాస్తవానికి ఇది రాజకీయ పార్టీ కాకపోయినా ఆ స్థాయిలో ఈ దేశ భవిష్యత్తు గురించి ఆలోచించడం ఎంతో గొప్పవిషయమే కదా. వాటిలో ప్రధానంగా... ఎన్నికల ముందు ఒక పార్టీలో ఉండి, గెలిచిన తర్వాత మరో పార్టీలోకి దూకే (జంపింగ్) పార్టీఫిరాయింపులను సహించబోమని నాయకుల ప్రవర్తనను తీవ్రంగా హేళన చేస్తున్నది. ప్రధానంగా సుప్రీంకోర్టు జడ్జీలు పదవీవిరమణ చేసిన అనంతరం ఎలాంటి రాజ్యసభ పదవి ఇవ్వబోమని హామీ ఇచ్చింది. కేంద్రంలో ఉన్న బీజేపీ చేసిన ఇలాంటి పనులను గుర్తు చేసింది. గత తరాల వారు రాజకీయాలపై అసంతృప్తి ఉంటే నిరాశ పడటమో, లేదా ఓటింగ్ కు దూరంగా ఉండటమో చేసేవారు. కానీ నేటి జెన్-జీ యువత తమ నిరసనను చాలా సృజనాత్మకంగా వ్యక్తపరుస్తున్నది. సమాజంలో పెరుగుతున్న అవినీతిని, రాజకీయ అస్థిరతను చూసి కుంగిపోకుండా, నవ్వుకుంటూనే ఆలోచింపజేసేలా చేయడం వీరి ప్రత్యేకత. అది ప్రస్తుత కాలపు రాజకీయ నైతిక విలువల పతనానికి అద్దం పట్టే ఒక సామాజిక నిదర్శనం. యువత రాజకీయాలను ఎంత నిశితంగా గమనిస్తున్న దో నాయకుల అబద్ధాలను ఎంత సులభంగా పట్టుకుంటున్నదో చెప్పటానికి ఇదొక చకని ఉదాహరణ. ప్రజాస్వామ్యంలో పాలకులను ప్రశ్నించటానికి, విమర్శించటానికి ఇటువంటి ఆరోగ్యకరమైన, హాస్యాస్పదమైన వ్యంగ్యం ఎంతైనా అవసరం. ఇదిలా ఉండగా దేశంలో నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తున్న పాలకులు మాత్రం ఈ జెన్‌జీ ఉద్యమంపై ముక్కున వేలేసుకోవటం విస్మయం కలిగిస్తున్నది. యువతను నేరుగా ఎదుర్కోలేక ఆ పార్టీ ఆకౌంట్‌ను డిలీట్ చేయించే పనిలో కేంద్ర సర్కార్ ఉన్నది. నీట్ పరీక్షా పత్రం లీకేజీపై కూడా సీజేపీ తన నిరసనను తెలియజేయటం విశేషం. సీజేపీతో పాటు నేషనల్ పారాసైటిక్ ఫ్రంట్(ఎన్‌పీఎఫ్) ఏర్పాటై నేర చరిత్రలేని నాయకులు పార్లమెంట్‌లో ఉండాలని, చిన్నపాటి వర్షానికే నదులను తలపించే రోడ్లు ఉండొద్దనేది తమ ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు అది పేర్కొన్నది. సోషల్ మీడియాలో మీమ్స్ చేసుకుంటూ టైంపాస్ చేసేవాళ్లంటూ ఎగతాళి చేసిన వారంతా నేడు వాళ్ల పోరాటానికి సలాం చేయాల్సిందే. ప్రభుత్వాలను ప్రశ్నించే వారంతా సోషల్ మీడియా పార్టీలతో జత కడుతున్నారు. పాలకులు అసమర్థులుగా ఉన్నప్పుడు ప్రజల నుంచి తిరుగుబాటు వస్తుందనటంలో ఎలాంటి సందేహం లేదు. రేపటి భవిష్యత్తు వాళ్లది. పేదరికంలేని దేశంగా, అవినీతి రహితంగా తీర్చిదిద్దటంలో ఈ సీజేపీ, ఎన్‌పీఎఫ్‌లు తప్పనిసరి. దేశం కోసం పాటుపడేవారంతా ప్రశ్నించటం నేర్చుకున్నప్పుడే దొంగలెవరో దొరలెవరో తెలుస్తుంది. ఏదేమైనా యువత రాజకీయాలు మాట్లాడటం ఒక శుభ పరిణామమనే చెప్పాలి.

# పీవోడబ్ల్యూ రాష్ట్ర మహాసభలు

శ్రామికవర్గ మహిళా విముక్తే లక్ష్యంగా స్త్రీ--పురుష సమానత్వం కోసం పనిచేస్తున్నది ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ). ఈ సంఘం పుట్టుక, పెరుగుదల యాదృచ్ఛికంగా జరుగలేదు. ఐదు దశాబ్దాల క్రితమే పీవోడబ్ల్యూ హైదరాబాద్‌లో పురుడుపోసుకుంది. 1970 దశకానికి ముందు కొంత కృషి జరిగినా, 1974లో ఉస్మానియా యూనివర్సిటీలో అభ్యుదయ మహిళా సంఘంగా పీవోడబ్ల్యూ ప్రస్థానం మొదలైంది. ఆనాటి నుంచి మెట్టుమెట్టుగా ఎదిగి పునాదివర్గ మహిళలను కూడగట్టి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేపట్టి దేశవ్యాప్త గుర్తింపు పొందింది. పీవోడబ్ల్యూ ప్రయాణం పూలబాటలా సాగలేదు. 1976లో విధించిన అత్యవసర పరిస్థితి చీకటి కాలంలో ఎన్‌కౌంటర్లు, జైళ్ళు, నిర్బంధం, అణచివేతలను ఎదుర్కొన్నది. భూస్వాముల, గుండాల దాడులకు గురయ్యింది. రాజ్యహింసను భరించింది. ఈ క్రమంలో చింతాలక్ష్మి, సుశేనా, శాంతక్క, రాధ లాంటి అనేక మంది వీరవనితలను సంఘం కోల్పోయింది.




మహత్తర తెలంగాణ, వీరోచిత శ్రీకాకుళ సాయుధ పోరాటాన్ని, గోదావరిలోయ ప్రతిఘటనా పోరాట వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని తన గమ్యాన్ని సాధించడానికి పట్టుదలగా కృషి చేస్తున్నది. నాటి నుంచి నేటి వరకు పోరాటాలే ప్రాణంగా, ఉద్యమాలే ఊపిరిగా ఉద్యమాల కర్తవ్యాలను తన భుజస్కంధాలపై వేసుకొని రాష్ట్రంలో పనిచేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో పీవోడబ్ల్యూ 12 జిల్లాల్లో బలమైన నిర్మాణం, సంబంధాలు కలిగివుంది. నేటి స్త్రీలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమబాటను ఎంచుకొంది. స్త్రీలకు ఉపాధి భద్రత, ఆహార భద్రత, నివాస హక్కులు, భూమిహక్కులు కావాలని పీవోడబ్ల్యూ పోరాడుతోంది. రేషన్ కార్డులు, ఫించన్లు లాంటి సంక్షేమ పథకాలు అమలయ్యేలా పోరాడింది. కుటుంబాలను గుల్లచేసే మద్యాన్ని నిషేధించాలని ఉద్యమించింది. స్త్రీలపై నిత్యం జరిగే లైంగిక వేధింపులకు, గృహహింసకు వ్యతిరేకంగా పోరాడింది. సమాన పనికి సమాన వేతనం కావాలని ఉద్యమిస్తోంది. విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర సంక్షేమ పథకాల అమలు కోసం, ప్రత్యేక కేటాయింపుల కోసం పీవోడబ్ల్యూ నిరంతరం పోరాడుతోంది. ఆదివాసీల మనుగడ ప్రశ్నార్థకమౌతున్న వేళ ఆదివాసీ హక్కుల కోసం పోరాడింది. విజయవాడలో బుడమేరు పొంగి కనీవినీ ఎరుగని రీతిలో వరదలు వెల్లువెత్తినపుడు పీవోడబ్ల్యూ రాష్ట్రవ్యాప్తంగా విరాళాలు సేకరించి, రాజరాజేశ్వరీపేట, సింగ్‌నగర్, సుందరయ్యనగర్, కండ్రిక, భవానిపురం పేద ప్రజలకు నిత్యావసర సరుకులు, బట్టలు పంపిణీ చేసింది.

విజయవాడ ఆయేషా మీరా మొదలు విశాఖ మౌనిక వరకు జరిగిన అత్యాచారాలు, హత్యలపై మహిళల్ని సమీకరించి ఉద్యమాలు చేపట్టింది. చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని వివిధ రూపాల్లో పోరాటాలు నిర్వహించి ప్రజల్ని చైతన్యపరిచింది. మహిళల శరీరాల్ని మార్కెట్ సరుకులుగా మార్చే ఫ్యాషన్ పెరేడ్లు జరిగినపుడు వాటికి వ్యతిరేకంగా ఉద్యమించింది. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాల వల్ల మహిళల ఉపాధి, నివాస, రక్షణ, భద్రత, జీవించే హక్కులపై దాడి మరింతగా పెరిగింది. 33శాతం రిజర్వేషన్లను డీలిమిటేషన్‌కు ముడిపెట్టి మహిళా రిజర్వేషన్లను అందని ద్రాక్షగా మోదీ ప్రభుత్వం మార్చివేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ఆర్థిక, రాజకీయ విధానాలు ప్రజలను ముఖ్యంగా మహిళలను తీవ్ర సంక్షోభంలోకి నెడుతున్నాయి. అభివృద్ధి పేరిట ప్రపంచబ్యాంకు విధానాలను అమలు చేయడంతో బహుళజాతి సంస్థల పట్టు పెరగడమే కాకుండా సంపన్నులు, పేదల మధ్య అంతరాలు చాలా వేగంగా తీవ్రతరం అవుతున్నాయి. తన లాభాల కోసం, మార్కెట్ల విస్తరణ కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను అవసరం తీరిన తర్వాత క్రమంగా రద్దుచేసే పనిలో ప్రపంచ పెట్టుబడిదారీ వర్గం ఉంది. గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోడానికి, సంస్థను నిర్మాణపరంగా బలోపేతం చేసుకోవడానికి మే 23, 24 తేదీలలో గుంటూరులో 9వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయి. ఈ సభలను ప్రముఖ సామాజిక కార్యకర్త సోషీ సోర్ ప్రారంభిస్తారు. ఈ సభలలో మౌమితా ఆలం (బెంగాల్), జహారా (విశాఖపట్నం), కాత్యాయనీ విద్మహే (వరంగల్) ఇతర మేధావులు, రచయితలు పాల్గొంటారు.

# ఘనంగా తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు..





**బెల్లంపల్లి,మే24(సూర్యరేఖ)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను ఆదివారం బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమరి సూరిబాబు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్ నాయకత్వంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు.అనంతరం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో తాగునీటి సౌకర్యం కల్పించేందుకు బోర్‌వెల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్,మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి రమేష్,పీసీసీ సభ్యుడు చిలుముల శంకర్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,పాటు ప్రజాప్రతినిధులు,ఐఎన్‌టీయూసీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,మంచిర్యాల జిల్లా దళిత నాయకులు జమ్మికుంట విజయ్,ఎస్సీ విభాగం,బీసీ విభాగం, మైనారిటీ విభాగం నాయకులు,పార్టీ సీనియర్ నాయకులు,34వార్డుల కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణుల సమిష్టి సహకారంతో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని నిర్వాహకులు తెలిపారు.

# ఎల్లారం పోచమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్





**బెల్లంపల్లి,మే24(సూర్యరేఖ)**కన్నెపల్లి మండలం ఎల్లారం గ్రామంలోని శ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొన్నారు.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కారుకూరి రామచందర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని బోనం సమర్పించడంతో పాటు పట్టు వస్త్రాలను అందజేశారు .అంతకుముందు బుక్కలగుంటలోని గాంధారి మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ...నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కారుకూరి రామచందర్ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని పార్టీ బలోపేతం, ప్రజాసమస్యల పరిష్కారం,అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులు,కార్యకర్తలతో చర్చించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ దావా స్వాతి రమేష్ బాబు,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ సంయుక్త కన్వీనర్ నాతరి స్వామి,వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు,పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్టీసీ మంజూరు పత్రం అందజేసిన వెంకటసాయినగర్ కాలనీ ప్రతినిధులు





**ఉప్పల్,మే24(సూర్యరేఖ)** రామాంతాపూర్ పరిధిలోని వెంకటసాయినగర్ కాలనీకి చెందిన రామసానిభవాని అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.1,50,000 వేల ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ మేరకు ఎల్టీసీ పత్రాన్ని కాలనీ అధ్యక్షుడు విజయేందర్ రెడ్డి గౌరవ సభ్యులు వారి టీమ్ సభ్యులు కలిసి బాధితురాలికి అందజేశారు.ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి సహకారంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం ఎల్ఓసీ పొందడంతో పాటు,ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం మంజూరయ్యిందని తెలిపారు.ఈ సందర్భంగా బాధితురాలికి నిమ్స్ ఆసుపత్రిలో ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు రమేష్ గౌడ్,రవికుమార్,సంజీవ,ఐలేష్ యాదవ్,రమేష్ యాదవ్,శంకర్,రమేష్ శెట్టి,గోపాల్ , సర్వ సత్తయ్య యాదవ్,టీం సభ్యులు ఆర్.గోవింద్, జి.అశోక్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్,కొల్ల నవీన్ కుమార్, భూపతి నరసింహ, విద్యాసాగర్, రామకృష్ణ,శివ,బాల కొమురయ్య,నరేష్,జగన్,స్వామి,భూపతి రాము గౌడ్,శ్రీధర్ గౌడ్,చంద్రంచారి,గణేష్,హుసేన్, సిరినగుల పరశురామ్,కృష్ణ, సునీల్,మొగులయ్య, సమ్మన్న,తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోళ్లు ఎత్తివేయాలి,కార్మికులకు పని గంటలు తగ్గించాలి..

సిఐటియు జిల్లా కోశాధికారి చలమాల విఠల్రావు



**ఖమ్మం,మే24(సూర్యరేఖ)**కల్లూరు మండలంలో తాళ్లూరి వెంకటాపురం గ్రామంలో వినుకొండ రాంబాబు అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణరంగా కార్మికుల సమావేశంలో విటల్ రావు మాట్లాడుతూ...పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను నరేంద్రమోడీ ప్రభుత్వం రద్దుచేసి కార్మికులకు పని గంటల భారాన్ని పెంచుతూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. తక్షణమే కొత్త చట్టాలు రద్దుచేసి యధావిధిగా పాత పద్ధతిలోని కార్మిక చట్టాల అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో భవన నిర్మాణంగా కార్మిక వెల్ఫేర్ బోర్డ్ నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని, నిర్మాణరంగ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రైవేటుపరం చేయకుండా కాపాడాలని,అదేవిధంగా సిఎస్సి సెంటర్లు రద్దు చేయాలని,అదేవిధంగా వెల్ఫేర్ బోర్డులో పెండింగ్లో ఉన్న కార్మికుల కుటుంబాల పెళ్లిళ్ల డబ్బులు ,కాన్పు డబ్బులు,మరణించిన కార్మికుల డబ్బులు,వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్యసంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు తన్నీరు కృష్ణార్జున రావు,రైతు సంఘం మండల కార్యదర్శి ముదిగోడు అంజయ్య,భవన నిర్మాణరంగా కార్మికులు పాల్గొన్నారు.అనంతరం వెంకటాపురం గ్రామ భవన నిర్మాణం కార్మిక నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా వినుకొండ రాంబాబు,కార్యదర్శిగా మోదు రవి, కోశాధికారిగా ఈలప్రోలు హరీష్,గౌరవ అధ్యక్షులుగా ముదిగొండ అంజయ్య, లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికైన నాయకులను అభినందించడం జరిగింది.

## వడదెబ్బతో రికార్డ్ అసిస్టెంట్ మృతి..



**జన్నారం,మే24 (సూర్యరేఖ)** జన్నారం మండలం బాదం పెల్లికి చెందిన నరేష్ కు వడదెబ్బ తగలడంతో కుటుంబ సభ్యులు అతనిని మంచిర్యాల ఆస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఆయన మరణించాడు. దండేపల్లి మండలం తాహసిల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నరేష్ మృతిపై దండేపల్లి తాహసిల్దార్ రోహిత్ కార్యాలయ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

## రామంతపూర్ డివిజన్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలి..

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,మే24(సూర్యరేఖ)** రామంతాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పూనం భవన్ లో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మెంబర్‌షిప్ సన్నాహక సమావేశానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను మరింత పెంచేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకమని పేర్కొన్నారు.రామంతపూర్ డివిజన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉప్పల్ నియోజకవర్గంలో ప్రథమ స్థానంలో ఉండేలా ప్రతి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.అధిక సభ్యత్వ నమోదు చేసిన వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు,పసుల ప్రభాకర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ ముత్యాల నర్సిములు,స్థానిక నాయకులు, మాజీ డివిజన్ అధ్యక్షులు,యువ నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణింద్ర ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పై అవగాహన సదస్సు..



**ఉప్పల్,మే24(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జిల్లా పార్టీ సూచన మేరకు సెన్సిటివ్ ఇంటెన్సీ రివిజన్ ఎస్ఐఆర్ పైన అవగాహన సదస్సు ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణింద్ర అధ్యక్షతన సమావేశం జరిగింది.ముఖ్యవక్తలుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొర్రె కృష్ణ,బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి,లు పాల్గొని ఎస్ఐఆర్ గురించి మరియు బిఎల్ఏటులకి దిశా నిర్దేశం చేశారు.1951నుండి ఇప్పటివరకు 8 సార్లు ఎస్ఐఆర్ జరిగిందని చివరగా 2002 నుండి 2004 వరకు నిర్వహించారని తెలిపారు.ప్రత్యేక సమరణ ద్వారా జాబితాలో నిజమైన ఓటరు కచ్చితంగా ఉంటారని తెలిపారు.డూబ్లికేట్ ఓటర్లతో పాటు మరణించిన,శాశ్వతంగా వలస వెళ్లిపోయిన, రెండు ఓట్లు ఉన్నవాళ్ల ఓట్లు మాత్రమే తొలగిస్తారని తెలిపారు.పార్టీ ఆధ్వర్యంలో బూత్ స్థాయి ఏజెంట్లను తప్పక నియమించుకోవలసి ఉంటుందన్నారు.ప్రత్యేక సమగ్ర సవరణ తరువాత ఓటు హక్కు రానివారు ఉంటే ఆక్షేపణ చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు ,మోర్చా అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఉప్పల్ స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా సమర్థవంతమైన బందోబస్తు నిర్వహించిన పోలీసు సిబ్బందికి ఘన సన్మానం






**ఉప్పల్,మే24(సూర్యరేఖ)** ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)–7మ్యాచ్‌ల సందర్భంగా పటిష్టమైన పోలీస్ బందోబస్తు నిర్వహణలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీసు సిబ్బందిని అధికారులు అభినందించారు.ఈ సందర్భంగా ఉప్పల్ సబ్ ఇన్‌స్పెక్టర్లు చిరంజీవి,మధు,హెడ్ కానిస్టేబుల్ జంగయ్యలను సన్మానిస్తూ జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి,ఉప్పల్ జోన్ డీసీపీ సురేష్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ,ఏసీపీ వెంకట్ రెడ్డి,ఎస్ హెచ్ ఓ. రామలింగారెడ్డి, డిఐ. రవికు మార్,లు పాల్గొన్నారు.అలాగే సనరైజర్స్ హైదరా బాద్ క్రికెటర్లు అభిషేక్ శర్మ పాల్గొని పోలీసుల సేవలను అభినందించారు. మ్యాచ్ల సందర్భంగా భారీ సంఖ్యలో ప్రేక్షకులు తరలివచ్చినప్పటికీ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# ఏడు నెలల్లోనే అధ్వానంగా మారిన 765 డీజీ రోడ్డు..



పూర్తికాని డ్రైనేజీ పనులు మధ్యంతరన్నే ఆగిపోయిన వైనం..

**నిజాంపేట,మే24(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ముందు 765 డీజీ ధాంబర్ రోడ్డు పరిస్థితి దయనీయంగా మారింది.నిర్మించి ఏడు నెలలు గడవకముందే డాంబర్ లేచిపోయి గుంతలు పడటంతో పనులు నాసిరకంగా ఉన్నాయని ప్రయాణికులు గ్రామ ప్రజలు మండిపడుతున్నారు.వేల కోట్ల రూపాయల నిధులు వెచ్చించినా ఫలితం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డు దుస్థితి వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. మండల కేంద్రమైనప్పటికీ మండల కేంద్రంలో డివైడర్ చాలా చిన్నగా ఏర్పాటు చేయడంతో వాహనదారులు ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ పనులు కాస్త పూర్తి చేయకపోవడం మధ్యలోనే వదిలిపెట్టి పోవడం జరిగింది.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి దెబ్బతిన్నటువంటి రోడ్డును పునరుద్ధరించాలని డ్రైనేజీ పనులు కాస్త పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**రోడ్డు సైడ్ డ్రైనేజీ పనులను పూర్తి చెయ్యండి..**

**వెల్దుర్తి భరణి గౌడ్ బిఆర్ఎస్ నాయకుడు..నిజాంపేట**

మండల కేంద్రంలో 765డిజీ రోడ్డు పనులు తూతూ మంత్రంగానే ముగించారు.మండల కేంద్రమైనప్పటికీ డివైడర్ పనులు కూడా గ్రామంలో గ్రామం వరకు మాత్రమే నిర్మించారు.ఈ డివైడర్ పనులు ఊరు చివరి వరకు పనులు పునరుద్ధరించాలి.అలాగే గ్రామంలో ఒక సైడు డ్రైనేజీ పనులు పూర్తి చేసినప్పటికీ మరో సైడ్ మధ్యలోనే వదిలిపెట్టడం జరిగింది.మధ్యలో వదిలేసిన డ్రైనేజీ పనులను కాస్త పూర్తి చేయాలి.

# శ్రీచిలుకేశ్వర ఆంజనేయస్వామి దేవాలయంలో కోటిలింగాల స్థాపన బుకింగ్,

కరపత్రాన్ని ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి శ్రీకంచి కామకోటి పీఠాధిపతుల దివ్య ఆశీస్సులతో కోటిలింగాల స్థాపన కార్యక్రమం..




**ఉప్పల్,మే24(సూర్యరేఖ)** హరిహర క్షేత్రం శ్రీచిలుకేశ్వర ఆంజనేయస్వామి దేవాలయం సన్నిధిలో జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి శ్రీకంచి కామకోటి పీఠాధిపతులు వారి దివ్య ఆశీస్సులతో కోటిలింగాల స్థాపన కార్యక్రమం జరుగుతుంది.అందులో భాగంగా ఆదివారం లింగాల బుక్కింగ్ మరియు కర్రపత్రం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఏమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి ఆవిష్కరణ చేశారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని,రాజకీయాలకు అతీతంగా నాయకులు అందరూ ఆలయ నిర్మాణాన్నికి సహకరించాలని అన్నారు.ఆలయ పునర్నిర్మాణంలో భక్తులు, ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే అన్నారు.ఆలయ కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ మాట్లాడుతూ...అష్టోత్తర108 లింగాలకు రూ. 2116/–సహస్ర 1008 లింగాలకు రూ.21116/– చెల్లించి కోటిలింగాల స్థాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని ఆ భగవంతుడి కృపకు పాత్రులు కావాలని భక్తులకు తెలిపారు. కోటిలింగాల స్థాపన కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని ఆలయ పునర్నిర్మాణం కోసం విరాళాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షులుగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు బన్నాల ప్రవీణ్,ఆలయ మాజీ ప్రధాన కార్యదర్శి,ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్ ఎలక్ట్రానిక్) అధ్యక్షులు వద్దేపల్లి కిషోర్,ఆలయ కమిటీ ప్రతినిధులు బూరుగల రమేష్ గౌడ్,జెల్లీ మోహన్, అమృత లావు,గోనె అంజయ్య దేవసాని బాలచందర్,చాతరాసి సిధిరాజు,పాల్వంచ విఠల్, జయధీర్,కొంపల్లి రవీందర్,దేవుల పురుషోత్తం, ఆర్.బలరామ్,గూడ శ్రీశైలం,కావాలి నరసింహ,కొంగరి రామచంద్రర్,మాస శేఖర్,బోడ విద్యాసాగర్,శామీర్ పేట చంద్రయ్య,గుర్రాల మల్లేష్,పల్లె నర్సంగ్ రావు,ఈరేల్లీ రవీందర్ రెడ్డి,సంఘీ స్వామియాదవ్, ఓర్సు శేఖర్,సీకూరీ కృష్ణ,అకిటి బాల్ రెడ్డి, అనసూయ రెడ్డి,వాసు,గజ్జల సత్యరాజ్,మడిపడేగ శ్రీనివాస్,రవీందర్ గౌడ్,జల్లీ ప్రశాంత్,శ్రీనివాస్,వంశీ, మార్వాడీ అసోసియేషన్ సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరంతర పర్యవేక్షణలో బీరప్పగడ్డ అభివృద్ధి..

మాజీ కార్పొరేటర్ బన్నాల గీత

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాజీ కార్పొరేటర్ బన్నాల గీత



**ఉప్పల్,మే24(సూర్యరేఖ)**బీరప్పగడ్డ డివిజన్ లోని మజీద్ ఎదురుగా ఉన్న వీధి,బస్తీ దవాఖాన పక్కన వీధిలో సుమారు రూ.41 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. అనంతరం గీతా ప్రవీణ్ మాట్లాడుత...జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు రోడ్డు నిర్మాణ సమయంలో పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని, కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని,నిర్ణీత సమయంలో రోడ్డు పనులు పూర్తయ్యే విధంగా అధికారులు పనులను పర్యవేక్షిస్తూ,ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలని,కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ సమయంలో ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించకున్నా నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయకున్నా కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను కోరడం జరిగింది.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,కోకొండ జగన్,సాల్మన్ రాజ్,అడ్వకేట్ జగన్,మసి ఖురేషి,బంటిగౌడ్,సికందర్,సంతోష్,మహిళా నాయకురాలు జయమ్మ,బస్తీ వాసులు,ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ధన్వాడలో ఘనంగా ఎర్రశేఖర్ జన్మదిన వేడుకలు




**ధన్వాడ,మే24(సూర్యరేఖ)**మండల కేంద్రమైన ధన్వాడలో ఆదివారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు నరసింహులు నాయుడు ముదిరాజ్ సారథ్యంలో జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా రోడ్డు వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.అదేవిధంగా మాజీ ఎంపిటిసి గౌని శ్రీనివాసులు,మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పేదలకు ఆపన్న హస్తం సీఎం సహాయనిధి..

పేద ప్రజల ఆరోగ్య భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట..

4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రాము

లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ..



**మరిపెడ,మే24(సూర్యరేఖ)**పేదలకు ఆపదలో ఆపన్న హస్తం లా సీఎం సహాయనిధి ఉపయోగపడుతుందని, దరఖాస్తు పెట్టుకోగానే భరోసా లభిస్తోందని కౌన్సిలర్ మెరుగు రాము అన్నారు.ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ సహకారంతో మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన నవిళ్ళ రాములుకు మంజురైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శనివారం ఆయన నాయకులు కలిసి అందజేశారు.ఈ సందర్భంగా మెరుగు రాము మాట్లాడుతూ...సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు సంజీవని లాంటిదన్నారు.పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజల ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రభుత్వం ఈ పథకం కింద నిధులు మంజూరు చేస్తోందన్నారు.ఆర్థిక ఇబ్బందులున్నా పేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపకరిస్తుందని చెప్పారు.దీనిద్వారా నిరు పేదలు కూడా మంచి కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని గుర్తుచేశారు.సీఎం రేవంత్ రెడ్డి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.చెక్కు మంజూరికి కృషి చేసిన ఎమ్మెల్యే రాంచం ద్రునాయక్ కు,సహకరించిన మరిపెడ మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ మెరుగు రాములకులబ్ధిదారుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రాములు కుటుంబానికి సకాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా నిరంతరం శ్రమించిన 4వ వార్డు కౌన్సిలర్ మెరుగు రామును కాంగ్రెస్ సీనియర్ నాయకులు,స్థానికులు ప్రత్యేకంగా అభినం దించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారా యణ,కాంగ్రెస్ నాయకులు గుంటి రవి,మైనారిటీ సెల్ నాయకుడు యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్..

మరిపెడ బంగ్లా సన్‌రైజ్ స్ట్రైకర్స్ ఘన విజయం..
ఎల్లంపేటపై 43పరుగుల తేడాతో ఛాంపియన్‌గా నిలిచిన సన్‌రైజ్ జట్టు..
శ్రీకాంత్,రాజా మెరుపు బ్యాటింగ్..
విజేత జట్టుకు ప్రథమ బహుమతి అందజేసిన మరిపెడ సీఐ పవన్ కుమార్..
రన్నరప్ ఎల్లంపేట జట్టుకు ద్వితీయ బహుమతి ప్రదానం చేసిన ఎస్ఐ గంద్రాతి సతీష్..
పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా స్పోర్ట్స్ వీక్ కార్యక్రమం..
ఆర్కేవాకర్స్ సభ్యుల నుంచి ప్రత్యేక నగదు ప్రోత్సాహకం..




**మరిపెడ,మే24(సూర్యరేఖ)** 99ప్రజాపాలన-ప్రగతిప్రణాళిక స్పోర్ట్స్ వీక్ కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు మరిపెడ మున్సిపల్ కేంద్రంలో మరిపెడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో మరిపెడ బంగ్లా సన్‌రైజ్ స్ట్రైకర్స్ జట్టు అద్భుత ప్రదర్శనతో ఛాంపియన్‌గా నిలిచింది.ఫైనల్ మ్యాచ్‌లో ఎల్లంపేట జట్టుపై 43పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.టాస్ గెలిచిన సన్‌రైజ్ స్ట్రైకర్స్ జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 10 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 115పరుగులు చేసింది.జట్టులో శ్రీకాంత్ 46పరుగులు,రాజా41 పరుగులతో మెరిసి భారీ స్కోర్‌కు బాటలు వేశారు.అనంతరం 116 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఎల్లంపేట జట్టు సన్‌రైజ్ స్ట్రైకర్స్ బౌలర్ల ధాటికి 72పరుగులకే ఆలౌట్ అయింది.బౌలింగ్‌లో యుగేందర్ 4వికెట్లు,నవీన్ 3 వికెట్లు,రాజా 2వికెట్లు,నరేష్1వికెట్ తీసుకుని జట్టు విజయానికి కీలక పాత్ర పోషించారు.టోర్నమెంట్ విజేత సన్‌రైజ్ స్ట్రైకర్స్ జట్టుకు ప్రథమ బహుమతిని సీఐ పవన్ కుమార్ అందజేశారు.రన్నరప్ ఎల్లంపేట జట్టుకు ద్వితీయ బహుమతిని ఎస్ఐ గంద్రాతి సతీష్ ప్రదానం చేశారు.అదేవిధంగా ఆర్కే వాకర్స్ సభ్యులు విజేత సన్‌రైజ్ క్రికెట్ క్లబ్ సభ్యులకు ప్రత్యేకంగా రూ.1,516 నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా సీఐ పవన్ కుమార్,ఎస్ఐ గంద్రాతి సతీష్,లు మాట్లాడుతూ...క్రీడలతో స్నేహ సంబంధాలు బలపడడంతో పాటుగా శారీరక మానసిక ఉత్సాహాలు లభించి ఆరోగ్యంగా ఉంటారని వారు పేర్కొన్నారు.క్రీడాకారులకు క్రీడలతో ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్కే వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రవికుమార్,సుధాకర్ రెడ్డి,లక్ష్మణ్,సాయికిరణ్, నాగరాజు,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు

# ఎల్లంపేట ఐనాల వారి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి..

ఆత్మీయ సమ్మేళనం కోఆర్డినేటర్ ఐనాల పరశురాములు

**మరిపెడ,మే24(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేటలో నిర్వహించనున్న ఐనాల వారి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సమ్మేళనం కోఆర్డినేటర్ ఐనాల పరశురాములు కోరారు.ఆదివారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ నెల 31వ తేదీన ఎల్లంపేట గ్రామంలోని స్థానిక వివిఎన్ ఫంక్షన్ హాల్‌లో వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన ఐనాల కుటుంబాల సభ్యులతో భారీ స్థాయిలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐనాల వారి ఐక్యత,విద్య,వైద్యం,ఉపాధి రంగాల్లో చైతన్యం కల్పించి సమాజ అభివృద్ధికి దోహదపడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని పేర్కొన్నారు.జనవరి 14న ఖమ్మం జిల్లా వైరా మండలం కేజీ సిరిపురంలో తొలి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించామని,రెండవ సమ్మేళనం ఎల్లంపేటలో జరుగుతోందని తెలిపారు.అనంతరం మూడవ సమ్మేళనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరువూరులో,నాలుగవ సమ్మేళనం ఖమ్మం జిల్లా అమ్మపాలెంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఎల్లంపేటతో పాటుమరిపెడ ,చిల్లంచర్ల, ఉగ్గంపల్లి, అబ్బాయిపాలెం,కురవి మండలం నేరడ, మహబూబా బాద్ మండలం కంబాలపల్లి,నెల్లికుదురు మండలం నాగారం, సూర్యాపేట జిల్లా



నూతనకల్లు మండలం కుక్కుడం,హైదరాబాద్, ఖమ్మం జిల్లా వైరా మండలం కేజీ సిరిపురం,అమ్మపాలెం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరువూరు, కాకర్ల, శ్రీరాంపురం తదితర ప్రాంతాల నుంచి ఐనాల కుటుంబాల సభ్యులు హాజరవుతారని తెలిపారు.సుమారు 800 నుంచి 1000 మంది వరకు ఈ సమ్మేళనానికి హాజరయ్యే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమానికి ఐనాల వారి ఆడబిడ్డలను కూడా ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పలు నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో ఐనాల బిక్షం,చిన్నముత్తయ్య,మైసయ్య,నవీన్, నర్సయ్య, పుల్లయ్య, వీరస్వామి,సురేష్,బాబు,వెంకన్న,రాజేష్, ఉదయ్, కృష్ణ,మహేష్ ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు బొమ్మెన హరీష్ గౌడ్

**నెన్నెల్,మే24(సూర్యరేఖ)** ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు నెన్నెల్ మండలం జోగాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఘనపూర్,జోగాపూర్ రైతుల వడ్ల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు బొమ్మెన హరీష్ గౌడ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వర్షాలను దృష్టిలో ఉంచుకుని రైతులు ఇబ్బందులు పడకుండా వడ్ల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరలించేందుకు అవసరమైన లారీలను ఏర్పాటు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు,టార్పాలిన్లు, హమాలీల సౌకర్యాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,రైతులు గంటల తరబడి వేచి ఉండకుండా తూకం ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారని తెలిపారు.రైతుల ఖాతాల్లో డబ్బులు సకాలంలో జమ అయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారని అన్నారు.రైతులు పండించిన ప్రతి గింజకు ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తోందని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వడ్ల కొనుగోళ్లు వేగంగా నిర్వహించి ఈ వారం లోపే ధాన్యాన్ని తరలించేలా చర్యలు కొనసాగుతున్నాయని బొమ్మెన హరీష్ గౌడ్ తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామని




పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఘనపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గన్న సతీష్,స్థానిక నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన లీల గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్..



**నిజాంపేట,మే24(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆదివారం గంగారపు అశోక్ (21) గత 15రోజుల క్రితం గడిమ్ చెరువులో నీట మునిగి చనిపోవడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు మీనాక్షి లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ వారి కుటుంబాలకు ఆర్థిక సాయం చేస్తున్న డాక్టర్ మోహన్ నాయక్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ అధ్యక్షులు కొమ్మట బాబు,మాజీ సర్పంచ్ కొమ్మట సత్యనారాయణ,పంజా మహేం దర్, జెడ్ చెరువు సర్పంచ్ బాబునాయక్,వై. వెంకటేశం, భూమాగౌడ్, రాజునాయక్,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 82 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..



**నిజాంపేట,మే24(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన చాకలి బాల్ నర్సవ్వ 60వేలు,చీకటి కనకయ్య,కు 22వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సీఎంఆర్ఏఫ్ నిరుపేదలకు వరంగా మారిందన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు,గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం, ఉపసర్పంచ్ ఆకుల మహేందర్,వార్డు సభ్యులు భాజా చంద్రం,మధు, తిరుపతి,గ్రామస్తులు తిరుమలయ్య,బైరయ్య, సురేష్,చంద్రం,తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంటి నగర్ లో రూ.40లక్షల సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన




**ఉప్పల్,మే24(సూర్యరేఖ)** హెచ్‌ఎంటి నగర్ లో ఇదివరకే రూ.70 లక్షల సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు పూర్తికావొచ్చాయి. వెంటనే మరో రూ.40 లక్షల సిమెంటు రోడ్లు ఆదివారం ప్రారంభించడం జరిగింది.ఇదే కాకుండా ఇంకా మిగిలిన రోడ్లు ఏమైనా కొత్తగా వేయవలసినవి ఉంటే తక్షణమే తెలియజేయాలని ఎమ్మెల్యే తెలియజేశారు.హెచ్‌ఎంటి నగర్ చెరువు కాళీ చేయడం పట్ల కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు బుచ్చయ్య,రామ్ కోటేశ్వరరావు, యాదగిరి రెడ్డి,బాల్ రెడ్డి,నరసింహారెడ్డి,రామారావు, నరసింహ,వెంకటేశ్వర్లు,గోపాల్ రెడ్డి, వీరాంజనేయులు, సంతోష్,వెంకయ్యనారాయణ బాబు,జగన్మోహన్ రెడ్డి, గంగారెడ్డి, కుమార్,బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్,మేకల ముత్యంరెడ్డి, మేడల మల్లికార్జున్ గౌడ్,కట్ట బుచ్చన్నగౌడ్,వనం జయరాజ్, నరసింహ ,హనుమంతు,సుగుణాకర్ రావు,యాదయ్య లతోపాటు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

# వారాంతపు రెండు రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 438మందిపై కేసులు..

**నాంపల్లి,హైదరాబాద్,మే24(సూర్య రేఖ)** రోడ్డు భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నగరవ్యాప్తంగా వారాంతపు రెండు రోజుల పాటు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఈ నెల 22,23 తేదీలలో చేపట్టిన ఈ ప్రత్యేక డ్రైవ్లో,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ మొత్తం 438మంది డ్రైవర్లు పట్టుబడ్డారని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి.జోయల్ డేవిస్,ఐపిఎస్ విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.పట్టుపడిన వాటిలో ద్విచక్ర వాహనాలు 365,త్రిచక్ర వాహనాలు25,నాలుగు చక్రాల వాహనాలు 47,ఇతర వాహనాలు 1పట్టుబడాయి.మద్యం సేవించిన పరిమాణం ఆధారంగా నమోదైన కేసుల వివరాలు 30నుంచి 50శాతం మధ్య98 కేసులు,51నుంచి100 శాతం మధ్య191కేసులు101నుంచి 150శాతంమధ్య83కేసులు,151నుంచి 200 శాతంమధ్య 42కేసుల,201నుంచి 250శాతంమధ్య13కేసులు, 251 నుంచి300శాతంమధ్య06కేసులు,300 అంతకంటే ఎక్కువ శాతం05 కేసులు నమోదు కావడం నమోదు జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ డి. జోయల్ డేవిస్,ఐపిఎస్ గారు మాట్లాడుతూ... మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పట్ల మరియు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారి విషయంలో ఎలాంటి ఉండేది లేదని స్పష్టం




చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ఈ ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, వాహనదారులు,నగర ప్రజలు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని జాయింట్ కమిషనర్ డి.జోయల్ డేవిస్ వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

## కుల్కచర్ల మార్కెట్ యార్డ్ ని సందర్శించిన కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దేవర శ్రీనివాస్



**నాంపల్లి,హైదరాబాద్,మే24(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవర శ్రీనివాస్,కార్యదర్శి వడ్డే చంద్రయ్య,లతో కుల్కచర్ల మార్కెట్ యార్డ్ ని సందర్శించారు.ఈ సందర్బంగా పి.వి.ఆర్ ఫంక్షన్ హాల్ ల్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...సోమవారం నిర్వహించనున్న రైతు గోస బీజేపీ భరోసా యాత్రకు సంబంధించి ఏర్పాట్లు చూడడానికి ఇక్కడ రావడం జరిగిందని, వికారాబాద్ జిల్లాలో సుమారు 3000 రైతులతో బీజేపీ నాయకులకు స్వాగతం పలుకుతారని,ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామ చందర్ రావు వారితో పాటు కిసాన్ మోర్చా అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్య,ఎంపీలు,ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు బస్సు యాత్రకు ఇక్కడ చేరుకొంటారని తెలిపారు.వారు మార్కెట్ యార్డ్ ని సందర్శించి,రైతుల గోసాని వినిపియ్యడానికి వస్తున్నారని తెలిపారు.ఏర్పాట్లును వికారాబాద్ కన్వీనర్ ప్రహ్లాద్ రావు,మాజీ ఎమ్మెల్యే రత్నం,స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ రమేష్ తదితర బిజెపి నాయకులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.


## మేడ్చల్ లో ఐఎస్ఐ టెర్రరిస్టులతో లింక్ ఉన్న వ్యక్తి అరెస్ట్..

**మేడ్చల్,మే24(సూర్యరేఖ)** హోటల్ వెయిటర్ ముసుగులో నిరంతరం పాకిస్తాన్ ఉగ్రవాదులతో టచ్ లో ఉంటు మన దేశంలోని కొంత మంది ప్రముఖుల వివరాలను చేరవేస్తున్న వ్యక్తిని మేడ్చల్ పోలీసులు ఆదివారం అరెస్టు



చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం..ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన జాహేద్ ఫిబ్రవరి నెలలో హైదరాబాద్ నుండి మేడ్చల్ ప్రాంతానికి వలస వచ్చాడని,స్థానికంగా ఉన్న ముబారక్ హోటల్ లో వేటర్ పనిలోకి చేరి ఇక్కడే నివాసం ఉంటున్నాడని తెలిపారు.జాహేద్ తన ఇన్ స్టాగ్రాం ద్వారా పాకిస్తాన్ లోని ఉగ్ర వాదులతో నిరంతరం టచ్ లో ఉంటూ వారితో తాను పాకిస్తాన్ వస్తానని,ఉగ్రవాద శిక్షణలో పాల్గొంటానని పలుమార్లు కోరాడని తెలిపారు.ఈ నేపథ్యంలో అక్కడి పాకిస్తాన్ ఉగ్రవాదులు జాహేద్ కు కొన్ని పరీక్షలను కూడా పెట్టారని నీవు మేము చెప్పిన వారి సమాచారం ఇస్తే నీకు పాకిస్తాన్ రావడానికి అవకాశం ఇస్తామని చెప్పడంతో జాహేద్ కొంత మంది విఐపిల సమాచారంతో పాటు భద్రతకు సంబంధించిన కొన్ని విషయాలను వారికి షేర్ చేసినట్లు పోలీసులు గుర్తించారు.అంతేకాకండా జాహేద్ ఉగ్రవాదానికి సంబంధించిన విడియోలను చూడడంతో పాటు తుపాకులతో ఫోటోలు దిగుతు వాటిని సోషల్ మీడియాలో షేర్ చేస్తు ఉగ్రవాదంపై ఆకర్షితులైనట్లు పోలీసులు విచారణలో తెలుసుకున్నారు.జాహేద్ నుంచి ఒక మొబైల్ ఫోన్ తో పాటు,రెండు బొమ్మ తొపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులతో పాటు ఇంటలిజెన్స్,కౌంటర్ ఇంటలిజెన్స్ అధికారులు అప్రమత్తమై జాహేద్ కు సంబంధించిన అంశాలను లోతుగా విచారిస్తున్నారు.జాహేద్ సోషల్ మీడియాలో షేర్ చేసిన సమాచారంతో పాటు డిలీట్ అయిన ఇన్ ఫర్మేషన్ గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు.జాహేద్ పాకిస్తాన్ లో ఉన్న ఉగ్రవాదితో మాట్లాడిన విషయంపై కూడా పోలీసులు విచారణ జరపడంతో ఆవ్యక్తి ప్రస్తుతం పాక్ లో టెర్రరిస్టు కార్యక్రమాలను నిర్వహించడంలో యాక్టివ్ గా ఉన్నట్లు తెలిసింది.జాహేద్ ను అరెస్టు చేసిన మేడ్చల్ పోలీసులు మరోసారి అతనిని కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించనున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ముత్యాల, వీరన్ననాయక్



**కారేపల్లి,మే24(సూర్యరేఖ)** మండల పరిధిలోని వెంకటయ్యతండా గ్రామంలో ఇస్లావత్ పార్వతి లక్ష్మన్ నాయక్ వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు .ఆదివారం వారి వివాహ వేడుకకు మాజీ వైరా ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ,మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న,తోపాటు సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షుడు భూక్యారంగారావు,మాజీ సర్పంచ్ భానోత్ కుమార్,గూగులోత్ భగవాన్ దాస్,ఖమ్మం జిల్లా లైవ్ వేదిక ఇన్చార్జి బానోత్ బాలు నాయక్ హాజరై నూతన జంటను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గౌస్ పాషా,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాలిక సారయ్య,బీఆర్ఎస్ పార్టీ బీసీ సంఘం మాజీ మండల అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు,నాయకులు బొబ్బిలి బుజ్జియాదవ్, స్థానిక వైద్యులు గూగులోత్ బాబూలాల్,కృష్ణ నాయక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు శంకర్ నాయక్,జగన్,శోభన్ బాబు, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## టీపిసిసి అధ్యక్షులు మహేష్కుమార్ గౌడ్ ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలీ..



గజ్రే కిషన్

**నాంపల్లి,హైదరాబాద్,మే24(సూర్యరేఖ)** ప్రముఖ రాజకీయ నాయకుడు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు,శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్కుమార్ గౌడ్ జన్మదినం పురస్కరించుకొని జియాగూడ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గజ్రే కిషన్ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా గజ్రే కిషన్ మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలే ఊపిరిగా ప్రజాసేవలో కొనసాగుతున్న మహేష్ కుమార్ గౌడ్ నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ,రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.అధ్యక్షులు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని దేవుడిని వేడుకున్నా మన్నారు.

## నాలుగు జిల్లాలకు ఇన్చార్జిగా సిరికొండ సుదర్శన్ చారి



**కామారెడ్డి,మే24(సూర్యరేఖ)**అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగా ణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం శ్రీసిరికొండ సుదర్శన్ చారిని కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఇన్చార్జిగా నియమిం చారు.ఈ సందర్భంగా సిరికొండ సుదర్శన్ చారికి పలువురు శుభాకాంక్షలు తెలియచేశారు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వర్కింగ్ ప్రెసిడెంట్ గుండోజు గంగాధర్, ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి,అధికార ప్రతినిధి పడాల సతీష్ చారి,కోశాధికారి ఆవంచ మురళి,గౌరవ సలహాదారులు కనపర్తి లక్ష్మణ్ చారి, మహిళా గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, మహిళా అధికార ప్రతినిధి కస్తోజు శ్రావణి, ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని,మహిళా కార్యదర్శులు బోనాల ఇందిర,దిగోజు లక్ష్మి, ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాసచారి,ప్రచార కార్యదర్శి,కొల్లోజు సురేష్ చారి,అంబర్పేట్ అధ్యక్షులు కొండోజు నర్సింహ చారి,ఈసీ మెంబర్స్ కె. లోకనాథం,చంద్రశేఖర్,యూత్ అధ్యక్షులు కే.అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా సర్ ప్రక్రియ పై అవగహన కార్యక్రమం..



**నాంపల్లి,హైదరాబాద్,మే24(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ మరియు వివిధ శేత్రాల ప్రతినిధుల సమావేశం బీజేపీ కార్వాన్ డివిజన్ ఆధ్వర్యంలో ఆంద్రున్ కార్వాన్ లోని క్రాంతిభవన్ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా భారతీయ జనతా పార్టీ సర్ జోన్ 3కో-కన్వినర్ భారత్వజ్ హాజరై సర్ ప్రక్రియ మీద అవగాహనా కల్పించాచడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ...భారత ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను పారదర్శకంగా,దోషరహితంగా తయారు చేయడానికి చేపట్టిన సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియనే సర్ అంటారన్నారు.అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం ప్రధాన ఉదేశ్యమన్నారు.నకిలీ ఓటర్లను,మరణించిన,అర్హత లేని ఓటర్ల పేర్లను జాబితా నుండి తొలగించడం దీని ముఖ్యఉద్దేశ్య అని పేర్కొన్నారు .ఈ సమావేశంలో సీనియర్ నాయకులూ శివరత్నం,వజ్ర లింగం,కర్వాన్ అసంబ్లీ బి.ఎల్.ఏ1పడాల అనంత కృష్ణ,భారతీయ జనతా పార్టీ కర్వాన్ డివిజన్ అధ్యక్షులు ఉద్దడి జగదీష్ కుమార్,వివిధ కుల సంఘాల పెద్దలు, వివిధ బస్తీ ల అసోసియేషన్ ల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,పలు బస్తీ వాసులు,భారతీయ జనతా పార్టీ నియమించిన కర్వాన్ డివిజన్ బి.ఎల్.ఏ 2లు,భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలుభారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జియాగూడ డివిజన్ బి.సి రిజర్వేషన్ అయినందుకు అమ్మవారికి మొక్కులు చెల్లించుకొన్న నరహరిచారి



**నాంపల్లి,హైదరాబాద్,మే24(సూర్య రేఖ)** గ్రేటర్ హైద్రాబాద్ లో త్వరలో జరుగనున్న కార్పొరేటర్ ఎన్నికల్లో జియాగూడ డివిజన్ స్థానం బి.సి రిజర్వేషన్ కేటాయింపు అయినందుకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నాయకుడు,బిఆర్ఎస్ పార్టీ జియాగూడ డివిజన్ మాజీ అధ్యక్షులు నరహరిచారి పార్టీ శ్రేణులతో గండి పేట గండిమైసమ్మ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకొన్నారు.ఈ సందర్బంగా నరహరిచారి మాట్లాడుతూ...తనకు డివిజన్ లో పార్టీ పరంగా ఎలాంటి పోటీ లేదని,పార్టీ అధిష్టానం చొరవ చూపి జియాగూడ డివిజన్ కార్పొరేటర్ స్థానం టిక్కెట్టు ఇస్తే భారీ మెజారిటీతో గెలుపు సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులూ మంగి కిషోర్ కుమార్ ,హేమంత్,మధు,తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## ఉసిరికాయలపల్లిలో శ్రీకోటమైసమ్మ అమ్మవారి పూజలు..



**కారేపల్లి,మే24(సూర్యరేఖ)** ఉసిరికాయలపల్లి గ్రామంలో వెలసిన ఆరాధ్యదైవం శ్రీకోటమైసమ్మ అమ్మవారి జన్మ స్థలమైన గుట్టపై ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి మొక్కుబడులు చెల్లించి యేటపోతులు సమర్పించారు.అమ్మవారి ఆలయం వద్ద ఉదయం నుంచే భక్తులతో సందడి నెలకొంది.మహిళలు బోనాలు సమర్పించగా,భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. డప్పుల మోతలు,జైమైసమ్మ నినాదాలతో గుట్టప్రాంతం మారుమోగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దొర ఈసాల హరిబాబు,ఈసాల చెన్నయ్య, పోడుకు సత్యం,ఈసం బాబురావు,ఈసం శ్రీనివాస్, పున్నం శ్రీనివాస్,పొడుగు రమేష్,గుంపిటి నాగరాజు, దేవుడు బిక్షమయ్య,కోఆప్షన్ సభ్యుడు మోరపాక శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా శ్రీమైసమ్మ అమ్మవారి పూజలను గ్రామస్తులు ఘనంగా నిర్వహిస్తూ సంప్రదాయాలను కొనసాగిస్తున్నారని గ్రామ పెద్దలు తెలిపారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713


# ఘనంగా తెలంగాణ రక్షణ సేన జండా పండుగ..





**మంచిర్యాల,మే24(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా నియోజకవర్గంలోని నాగార్జున కాలనీ25వ డివిజన్‌లో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో జండా పండుగ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.జిల్లా ఇంచార్జి ఉదారి చంద్రమోహన్ గౌడ్,నియోజకవర్గ ఇంచార్జి ఐతే ప్రశాంత్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రసకొండ సురేష్,లక్ష్మీపావని ఆధ్వర్యం వహించారు.కార్యక్రమం ప్రారంభంలో సీసీసీ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహిస్తూ నాగార్జున కాలనీ 25వ డివిజన్‌లో తెలంగాణ రక్షణ సేన జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, హెచ్‌ఎంఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి ఉదారి చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ...తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించిన పాంచజన్య పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.జిల్లావ్యాప్తంగా జండా పండుగను విజయవంతంగా నిర్వహిస్తూ ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ రక్షణ సేన జెండా ఎగరవేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామస్థాయి ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.జండా పండుగ కార్యక్రమం ద్వారా కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపి పార్టీ అభివృద్ధికి మరింత కట్టుబాటుతో ముందుకు సాగుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంఎస్ నాయకులు సారన్న,మంచిర్యాల జిల్లా జాగృతి మాజీ అధ్యక్షుడు ప్రేమ్ రావు,చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి వడ్లకొండ రాజేష్,మేడి రాజశేఖర్,బెల్లంపల్లి ఇంచార్జి సజన్,మహిళా విభాగ నాయకురాలు సంధ్యారాణి,జిల్లానాయకులు రామ్మోహన్ చారి,సందీప్ గౌడ్,సంపత్,అనిల్, వేముల సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి



రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**మంచిర్యాల,మే24(సూర్యరేఖ)** రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాలశాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర,ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్,పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు,ఇతర అధికారులతో కలిసి ఇతర మంత్రులు,అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు,పార్లమెంట్ సభ్యులు,శాసనమండలి సభ్యులు,శాసన సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా 141లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని,ఇందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 8వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, 8 వేల 749 కోట్ల రూపాయల కనీసం మద్దతు ధరను విడుదల చేయడం జరిగిందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని,కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ...వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని,సరిపడా హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు.గతంలో రైతులు వరిధాన్యం కొనుగోలు నగదు చెల్లింపు విషయంలో నెలల తరబడి వేచి ఉండవలసి వచ్చేదని,ఇప్పుడు వెంటనే చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు.పట్టణాల అభివృద్ధిలో భాగంగా వాయు కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఇందులో భాగంగా వ్యవసాయ వ్యర్థాల కాల్చివేసే రైతులకు వాయు కాలుష్య నివారణపై అవగాహన కల్పించాలని తెలిపారు.అనంతరం రాష్ట్ర మహిళా, శిశుసంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క),రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,మహిళా శిశుసంక్షేమశాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్,పంచాయతీరాజ్- గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి దాన కిషోర్ లతో కలిసి 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించారు.మహిళా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బ తినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములు ,కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు ధాన్యం తరలించడం జరుగుతుందని తెలిపారు.జిల్లా స్థాయి అధికారుల సమన్వయంతో ప్రతిరోజు వరి ధాన్యం ప్రక్రియ పురోగతిపై పర్యవేక్షించడం జరుగుతుందని, వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి బ్రహ్మారావు,జిల్లా మేనేజర్ శ్రీకళ,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోటాపోటీగా పిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు.

**కామారెడ్డి,మే24(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు పోటాపోటీగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలుగా ఏర్పడి పీసీసీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు నిర్వహించారు.కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.టిపిసిసి జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కార్యాలయంలో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా కేక్ కట్ చేసి నిర్వహించారు.పార్టీ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకుల రవికుమార్ ఎన్ఆర్ఐ కువైట్ అధ్యక్షులు పర్వీజ్ అహ్మద్ తోపాటు కామారెడ్డి మండల అధ్యక్షులు రాజాగౌడ్. ఇప్ప శ్రీనివాస్,ముబాషీర్ అలీ,అంజాత్, అజ్మత్ భాయ్,లక్కపతిని గంగాధర్,కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.టిపిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకల్లో మరోసారి కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలుగా ఏర్పడి కార్యక్రమాలు చేయడంతో కాంగ్రెస్ కార్యకర్తలు నిరాశ మొదలైంది.ఆరు నెలల క్రితం జిఆర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కేంద్ర కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ప్రారంభించారు.ఇప్పటినుండి ఈ కార్యాలయంలోనే ప్రతీ కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు



## భూక్యారంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పువ్వాల దుర్గాప్రసాద్ సన్మాన సభకు భారీగా చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు



**కారేపల్లి,మే24(సూర్యరేఖ)** వైరా ఎమ్మెల్యే శ్రీమాలోత్ రాందాస్ నాయక్ ఆదేశానుసారం ఖమ్మంలోని ఎస్సార్ గార్డెన్‌లో నిర్వహించబడుతున్న ఖమ్మం జిల్లా సుడా చైర్మన్‌గా పదవి ప్రమాణ స్వీకారం చేయనున్న శ్రీపువ్వాల దుర్గాప్రసాద్ సన్మాన సభకు గాదెపాడు, సీతారాంపురం ,మోట్లగూడెం గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా చేరుకున్నారు .ఈ కార్యక్రమానికి సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో సర్పంచులు, ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,ముఖ్యనాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభకు హాజరైన నాయకులు, కార్యకర్తలు పువ్వాల దుర్గాప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఆయన సేవలు మరింత ఉపయోగపడాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

## జన్మదినంన యాదాద్రి లక్ష్మీనరసింహ్మాస్వామిని దర్శించుకున్న బీజేపీ నేత కేంసరం సరళ..



**నాంపల్లి,హైదరాబాద్,మే24(సూర్యరేఖ)** లంగర్ హౌస్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అనుబంధ మహిళ మోర్చ అధ్యక్షురాలు కేంసారం సరళ రవి కుమార్ జన్మదినం పురస్కరించుకొని కుటుంభం సమేతంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుతో యాదాద్రి లక్ష్మినరసింహ్మ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కండ్లు చెదిరే కట్టడాలు,అడుగడుగునా ఆధ్యాత్మిక వాతావరణంతో అద్భుత దివ్యక్షేత్రంగా పునర్నిర్మితమైన మన యాదాద్రి నిలిచిందన్నారు.తెలంగాణ గర్వించదగ్గ ఆధ్యాత్మిక వారసత్వ సంపదగా మన యాదాద్రి లక్ష్మినర్సింహ్మ స్వామి పుణ్యక్షేత్రం దేశంలోనే ప్రత్యేకంగా నిలిచిందన్నారు.యాదాద్రి మన సంస్కృతికి,భక్తికి నిలువెత్తు నిదర్శనం ఈ పుణ్యక్షేత్రం ఉందని కేంసారం సరళ రవి కుమార్ అన్నారు.

## బక్రీద్ సందర్భంగా ప్రారంభమైన గొర్రెల అమ్మకాలు..

**జత రూ.26వేల నుండి 32వేల వరకు విక్రయం..**



**జల్ పల్లి,మే24(సూర్యరేఖ)** బక్రీద్ పండగ సమీపిస్తున్న సందర్భంగా జల్ పల్లి కార్గో రోడ్డులో గొర్రెల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ పరిధి,ఎర్పోర్ట్ రోడ్డులో పొట్టేళ్లు,గొర్రెలు,మేకలను అమ్మకానికి భారీగా ఏర్పాట్లు చేశారు.ఈ ఈనెల 28న ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకోనున్నారు.అయితే బక్రీద్ సందర్భంగా జల్ పల్లిలో గొర్రెల ధరలు రికార్డు స్థాయిలో పెరిగాయి. గతేడాది ఉన్న ధరల కంటే ఇప్పుడు వేల రూపాయలు ఎక్కువ పలుకుతున్నాయి.నగరంలో గొర్రెల ధరలు కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి.ఒక జత గొర్రెలను వ్యాపారులు రూ.26 వేల నుండి 35 వేలకు విక్రయిస్తున్నారు.గత ఏడాది బక్రీద్ సమయంలో ఉన్న ధర కంటే దాదాపు రూ.8 వేలు ఎక్కువ అని వ్యాపారులు అంటున్నారు. తెలంగాణలోని జిల్లాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర,ఏపీ నుంచి కూడా హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు గొర్రెలు తరలివస్తున్నాయని ,రేట్లు పెరగడానికి ఇంధన ఛార్జీలు కూడా కారణమని వ్యాపారులు చెబుతున్నారు.బక్రీద్ పండగ దగ్గర పడుతుం డటంతో ధరలు మరింత పెరుగుతాయని అన్నారు.నగరానికి సమీపంలో ఉన్న జల్ పల్లి సర్కిల్ పరిధి,ఎర్పోర్ట్ రోడ్డులో ఖాళీ ప్రదేశం ఉండటం దానికి తోడు ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఉండకుండా,అమ్మకానికి ఎంతో అనువైందన్నారు. ఇక్కడ గొర్రెలను,మేకలను కొనుగోలు చేయడానికి నగర పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు వస్తారన్నారు.బక్రీద్ సమయంలో గొర్రెలను వధించే ప్రక్రియనే ఖుర్బానీ అంటారు.ప్రస్తుత కాలంలో అపార్ట్మెంట్లలో ఖుర్బానీ చేసేందుకు చోటు ఉండటం లేదు.దాన్ని దృష్టిలో ఉంచుకుని కొందరు ఖుర్బానీ చేసిన తర్వాత మాంసాన్ని బంధువులు, స్నేహితులకు ఇంటికే తీసుకొచ్చి పంచిపెడుతారు. అయినా నగరంలో చాలా మంది ఖుర్బానీ కోసం జంతువులను కొనుగోలు చేసే సాంప్రదాయ పద్ధతిని ఇష్టపడుతున్నారు .కేవలం హైదరాబాద్ నగరంలోనే లక్షల కొద్దీ గొర్రెలు అమ్ముడుపోతా యని అంచనా. ముస్లింలు సాంప్రదాయం ప్రకారం గొర్రెలను బలి ఇచ్చి మాంసాన్ని మూడు సమాన భాగాలుగా విభజిస్తారు. ఒక భాగం స్నేహితు లు, పరిచయస్తులు,కుటుంబ సభ్యులకు పంచుతారు.మిగతా భాగం పేదలకు ఇస్తారు.మిగిలిన చివరి భాగం గ్రహీత కోసం ఉంచుతారు .గొర్రెల విక్రయం కోసం జల్ పల్లిలో ప్రత్యేక కౌంటర్లు ఉంటాయన్నారు

# లోతైన వేసవి దుక్కులతో రైతన్నలకు లాభాలు మెండు..

ముందస్తు దుక్కులతో పంటకు మేలు..
లోతు దుక్కులతో భూసారం పెంపు,చీడపీడల నివారణ..
భూమి కోతకు గురికాదు,కలుపు నివారణకు దోహదం..
మెరుగైన దిగుబడులకు అవకాశం..
భూమిలో ఇంకనున్న వర్షపు నీరు వానాకాలం సాగుకు ప్రయోజనకరం..
ముందస్తు ప్రణాళికతో పెరగనున్న పంట దిగుబడి..
వేసవి వర్షాలకు దుక్కులు దున్నుకోవాలని వ్యవసాయశాఖ అధికారుల సూచన..

**మరిపెడ,మే24(సూర్యరేఖ)** వానకాలం,యాసంగి పంటల తర్వాత తిరిగి వర్షాకాలం వచ్చే వరకు చాలా మంది రైతులు అవగాహన లేమితో భూమిని దున్నకుండా అలాగే వదిలేస్తారు.దీంతో కలుపు మొక్కలు పెరిగి భూమినిలోని నీటిని,పోషక పదార్థాలను గ్రహించి భూమికి బలం (సత్తువ)లేకుండా చేస్తాయి.ఇదే వేసవిలో లోతు దుక్కులతో రైతన్నకు లాభాలు మెండుగా వస్తాయి.వేసవి లోతు దుక్కులతో భూమిపై పొరలు కిందికి,కింది పొరలు పైకి తిరగబడి నేల సారవంతంగా వృద్ధి చెందుతుంది.కలుపు యాజమాన్య ప్రక్రియ వేసవికాలం నుంచే చేపడితే కలుపు మందులను ఆశ్రయించకుండా రైతులు ప్రత్యామ్నాయ పద్ధతులపై దృష్టి సారించడానికి వీలు కలుగుతుంది. అంతే కాకండా భూమిని లోతు దుక్కులు దున్నడం వల్ల మిగిపోయిన కలుపు మొక్కలను పూర్తిగా నాశనం చేయవచ్చు.పంటలు పూర్తి అయిన తర్వాత మిగిలిన కలుపు మొక్కలు తొలకరి వర్షాలకు అధికంగా విత్తనోత్పత్తి చేసుకుంటాయి.అందువల్ల వేసవిలో తప్పనిసరిగా లోతు దుక్కులు దున్నాలి.ఇలాంటి దుక్కుల వలన భూమిలో ఉన్న కీటకాల గుడ్లు,లార్వాలు చనిపోవడంతో పాటు గడ్డిజాతులు అయిన తుంగ,గరికను అరికట్టవచ్చు.భూమిలోని పోషకాలు కూడా పెరగడంతో పాటు పంట దిగుబడి భాగా వస్తుంది.లోతు దుక్కులు నెలను చదును చేసే పనులే కాకుండా వేసవిలో వచ్చే జల్లులు,తొలకరి వర్షాలకు ఉపయోగించుకుని నేల అవసరాన్ని బట్టి పైపొరల్లోని కలుపు విత్తనాలు చాలా వరకు మొలక దశలోనే అంతరించిపోతాయి.

**దున్నకపోతే నష్టాలే..**

యాసంగి పంటల కోతల తర్వాత చాలా మంది రైతులు భూమిని అలాగే వదిలేస్తారు.దీంతో ఖాళీ భూముల్లో కలుపు మొక్కలు,ఇతర గడ్డిజాతి మొక్కలు పెరుగుతాయి.ఇవి భూమిలోని నీటిని,పోషక పదార్థాలను గ్రహించి భూమికి సత్తువ లేకుండా చేసి,భూసారాన్ని తగిసాయి.భూమి లోపలి పొరల్లోని నీరు ఆవిరైపోతుంది.వేసవి దుక్కులు లేకుంటే తొలకరి వర్షపు నీరు భూమిలోకి ఇంకకుండా పోతుంది.వర్షాలతో భూమి కోతకు గురవుతుంది.ఖాళీ భూముల్లో చీడపురుగుల భారీగా వృద్ధి చెందుతాయి.ఫలితంగా రాబోయే పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది.

**వేసవి దుక్కులే కీలకం..**

వర్షాకాలం సాగుకు నెల రోజుల ముందు నుంచే పంటచేలను చదును చేసి దుక్కులు దున్ని తొలకరికి ముందే విత్తుకోవడానికి సిద్ధం చేసుకోవాలి. పంటకోతల అనంతరం భూమిని వృధాగా వదిలి వేయకుండా లోతుగా దుక్కి దున్నితే పంటలను ఆశించే చీడ,పీడలను నివారించవచ్చు.అంతే కాకుండా వానలు కురిస్తే నీరు భూమి లోపలి వరకు చేరుతుంది.మొదటిసారి దుక్కులు దున్నిన తర్వాత రెండోసారి దున్నే ముందు పశువుల ఎరువు,వర్మీ కంపోస్టు లేదా చెరువు మట్టిని పొలంలో వెదజల్లితే పంట దిగుబడి సామర్థ్యం పెరుగుతుంది.



**లోతు దుక్కులతో ప్రయోజనాలు..**

దుక్కులను దున్నడంతోనూ రైతులు సరైన మెళకువలు పాటించాలి,దుక్కులు సుమారు 9 అంగుళాల లోతు దున్నేలా చూసుకోవాలి,వేసవిలో లోతు దుక్కుల వల్ల నేలపై పొరల్లో ఉండే పురుగులు,తెగుళ్లు నశించే అవకాశం ఉంటుంది.నేలను లోతుగా దున్నినప్పుడు నేలలో దాక్కునే,నిద్రావస్థలో ఉండే పురుగులు,తెగుళ్లను కలుగజేసే శిలీంద్రాలు ఎండల బారిన పడి నశిస్తాయి.భూమిని దున్నేటప్పుడు వాలుకు అడ్డంగానే దున్నాలి.తద్వారా గాలి,వర్షం నీటి ద్వారా భూమి కోతకు గురికాకుండా ఎక్కడపడిన వర్షపు నీరు అక్కడే పడి ఇంకిపోతుంది.భూమి పొరల్లో తేమ పెరుగుతుంది.ఆ తర్వాత వేసే పంట వేరు వ్యవస్థ నేల లోపలి పొరల్లోకి చొచ్చుకెళుతుంది.తద్వారా పైరుకు రోగ నిరోధకశక్తి పెరుతుంది.వర్షాలకు ముందే భూమిని దున్నడం వల్ల తొలకరి వర్షపు నీరు భూమిలోకి ఇంకుతుంది.భూమి కోతను నివారిస్తుంది.

**రైతులు వేసవి లోతు దుక్కులు దున్నుకోవాలి..**
**అరవింద్,ఏఈవో మరిపెడ**

వేసవిలో దుక్కలను లోతుగా దున్నుకోవడం వల్ల రైతులకు వర్షాకాలంలో మంచి ఫలితాలు వస్తాయి.వానాకాలం,యాసంగి సీజన్లలో పంటలు కోసిన తర్వాత వేసవి లోతు దుక్కులు దున్నడంతో పంటల దిగుబడికి ఎంతో మేలు చేస్తుంది.లోతైనా దుక్కుల వల్ల నేల గుల్లబారి నీటి నిల్వ శాతం పెరుగుంది. పంటలను నాశనం చేసే పరుగులు నాశనమవుతాయి.ఎండాకాలంలో సేంద్రీయ ఎరువులు భూమిలో జల్లితే పంటల దిగుబడి బాగా వస్తుంది.

**వేసవిలో దున్నితే భూమికి బలం..**
**పోతుల వెంకటేశ్వర్లు,రైతు,మరిపెడ**

పంట కోత తర్వాత వెంటనే భూములు దున్నితే భూమికి బలం చేకూరుతుంది.రాలిన ఆకులు,చెత్త చెదారం కుళ్లడంతో నేల సారవంతం అవుతుంది.పంటల దిగుబడి ఎక్కువగా వస్తుంది.దుక్కులు దున్ని పెట్టుకుంటే వర్షాలు పడే నాటికి భూమిలో మంచి సత్తువ చేకూరుతుంది.తొలకరి పలుకరించిన వెంటనే ఎలాంటి పంటలు వేసుకున్నా దిగుబడి బాగా వస్తుంది.

# దీపక్‌నగర్‌లో అగ్నిప్రమాదం ..వృద్ధురాలి ఇంట్లో భారీ నష్టం





షార్ట్ సర్క్యూట్‌తో చెలరేగిన మంటలు..నగదు, బంగారం సహాసామాగ్రి దగ్ధం

**మందమర్రి,మే24(సూర్యరేఖ)**మందమర్రి పట్టణంలోని దీపక్‌నగర్‌లో ఆదివారం ఉదయం జరిగిన అగ్నిప్రమాదం స్థానికంగా కలకలం రేపింది.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓఇంట్లో మంటలు చెలరేగి భారీ ఆస్తి నష్టం సంభవించింది.ఈ ఘటనలో ఇంట్లోని విలువైన వస్తువులు, నగదు, బంగారం పూర్తిగా కాలిపోయాయి.దీపక్‌నగర్‌కు చెందిన తంగళ్లపల్లి భాగ్యలక్ష్మి అనే వృద్ధురాలు ఒంటరిగా నివసిస్తోంది.ఉదయం సమయంలో ఇంటి విద్యుత్ మెయిన్ బాక్స్‌లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడటంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. కొద్ది సేపట్లోనే మంటలు ఇంటి ముందు గది, సీలింగ్ వరకు వ్యాపించి ఇంట్లోని టీవీ,ఇన్వర్టర్,విద్యుత్ పరికరాలు,టేకు కలప సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి.అలాగే చికిత్స నిమిత్తం బ్యాంకు నుంచి తీసుకొచ్చి ఇంట్లో దాచిన రూ.20వేల నగదు, పావు తులం బంగారు ఉంగరం కూడా మంటల్లో కాలిపోయినట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది.అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న తాను చికిత్స కోసం డబ్బులు సిద్ధం చేసుకున్నానని, ఇప్పుడు అన్నీ కోల్పోయానని కన్నీటి పర్యంతమైంది. ఇంటి నుంచి దట్టమైన పొగలు రావడం గమనించిన స్థానికులు వెంటనే స్పందించి బెల్లంపల్లి ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు.అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.స్థానికులు కూడా నీళ్లు చల్లి మంటలను నియంత్రించడంలో సహకరించారు. సమయానికి మంటలను ఆర్పకపోతే ప్రమాదం మరింత విస్తరించే అవకాశం ఉండేదని స్థానికులు తెలిపారు.ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.2 లక్షల మేర ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాథోడ్ గణపతి సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేశారు.అనంతరం బీఆర్ఎస్ నాయకుడు రామసాని శేఖర్, కాంగ్రెస్ నాయకుడు సోత్కు సుదర్శన్ బాధితురాలిని పరామర్శించి ధైర్యం చెప్పారు.ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని బాధితురాలు విజ్ఞప్తి చేసింది

## వడగాలులపై అప్రమత్తంగా ఉండాలి..

సీఐ నునావత్ సాగర్,ఎస్సై భైర గోపి ప్రజలకు హెచ్చరిక





**కారేపల్లి,మే24(సూర్యరేఖ)** రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత, వడగాలుల ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కారేపల్లి సీఐ నునావత్ సాగర్,ఎస్సై భైర గోపి హెచ్చరించారు.అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు.ఎండలో ఎక్కువసేపు తిరగడం వల్ల వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.బయటకు వెళ్లే సమయంలో తెల్లటి దుస్తులు ధరించడం,తలకు టోపీ లేదా గుడ్డ కట్టుకోవడం మంచిదని తెలిపారు.ప్రజలు ఎక్కువగా చల్లటి నీరు,మజ్జిగ,కొబ్బరి నీరు వంటి ద్రవాలు తీసుకోవాలని,శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలని కోరారు.చిన్నపిల్లలు,వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఎండలో తిరగకుండా కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.వడదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆసుపత్రిని సంప్రదించాలని,ప్రజల ఆరోగ్య రక్షణ కోసం అందరూ అప్రమత్తంగా ఉండాలని కారేపల్లి పోలీసు అధికారులు కోరారు.

## సమ్మె శిబిరం వద్ద టెంటును తొలగించిన దుండగులను శిక్షించాలి..





**ఉట్నూర్,మే24(సూర్యరేఖ)** వివోఏల కనీస వెత్తనం చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని ఐదు రోజుల నుంచి శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న వివో ఏల ధర్నా శిబిరం టెంట్ ను రాత్రి గుర్తు తెలియని దుండగులు తొలగించారని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భరత్ చవాన్ అన్నారు.అనంతరం ఉట్నూర్ మండలంలోని ఆదివారం వివోఎలతో కలిసి ర్యాలీగా బయలుదేరి ఉట్నూర్ పోలీస్ స్టేషన్ ధర్నా శిబిరాన్ని తొలగించిన దుండగులను వెంటనే పట్టుకుని శిక్షించాలని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చాలీచాలని వెత్తనాలతో సతమతమవుతున్న వివో ఎలా సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వివోఏలు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్ లోని హనుమాన్ నగర్ కు నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఏనుగు మల్లారెడ్డి



**ఉప్పల్,మే24(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం లోని ఉప్పల్ డివిజన్ హనుమాన్ నగర్ కాలనీలో ఆదివారం జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ఏనుగు మల్లారెడ్డి సమీప ప్రత్యర్థి పై భారీ ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.గెలుపొందిన అనంతరం బాణాసంచా కాల్చి,స్వీట్లు పంచుకొని కాలనీవాసులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అధ్యక్షునిగా గెలుపొందిన ఏనుగు మల్లారెడ్డి మాట్లాడుతూ...హనుమాన్ నగర్ కాలనీలో గత 20సంవత్సరాలుగా కాలనీ కొరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టానని తెలిపారు.రానున్న రోజుల్లో రాజకీయాలకు అతీతంగా కాలనీ అభివృద్ధి కొరకు పాటుపడతామని తెలిపారు.నన్ను గెలిపించిన కాలనీ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..



**కారేపల్లి,మే24(సూర్యరేఖ)** సింగరేణి మండలం,పేరుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సంగ సురేష్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు.అదే గ్రామానికీ చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్ల రమేష్ ఆ కుటుంబ ఆర్థిక పరిస్తితిని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాస్ నాయక్ కు తెలపగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రూ.5వేలను కాంగ్రెస్ నాయకుల చేతుల మీదగా బాధిత కుటుంబాలకు అందజేయడం జరిగింది.అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బచలకూరి ఉపేందర్,వూడుగుల అజయ్ కుమార్, కాలపాక నాగేశ్వరావు ,మల్లెంపాటి శివాజీ,సోమనబోయిన కృష్ణ,రాయల హరీష్,అల్లెం సంపత్, ధుంపటి సతీష్,బుడిధ నరేష్,రాయల అశోక్,ప్రేమ్ కుమార్,సంగ బాలకృష్ణ ,సంగ నరేష్ తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మెడిసిటీ హాస్పిటల్ వైద్యుల అరుదైన చికిత్స..





**మేడ్చల్,మే24(సూర్యరేఖ)** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని మెడిసిటీ ఆసుపత్రిలో వైద్యులు అరుదైన చికిత్స చేశారు. ఎన్నో ఆసుపత్రుల చుట్టూ రెండేళ్లు తిరిగినా రోగికి లభించని ఊరట పూర్తి ఉచితంగా అరుదైన శస్త్ర చికిత్స ద్వారా ఊరట ఇచ్చిన మెడిసిటీ ఆసుపత్రి వైద్యులు.వివరాల్లోకి వెళ్తే యాదాద్రి భువనగిరి జిల్లా రాజం పేట మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన రామ నరసయ్య ఒక సాధారణ రైతు.రోగికి గత రెండు సంవత్సరములుగా ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది,విపరీతమైన దగ్గుతో ఇబ్బందులు ఏర్పడ్డాయని,ఎన్నో ఆసుపత్రుల చుట్టూ తిరిగినా ఆస్తమా అని భావించి మందులు వాడమని వైద్యుల సలహాతో చికిత్స తీసుకొన్నా ఊరట లభించలేదు,ప్రయోజనం కనిపించలేదు అని కుటుంబీకులు తెలిపారు.ఈ వైద్యులను ఈ ఇబ్బందులతో సంప్రదించడంగా ప్రొఫెసర్ డా.శైలజ,హెడ్, పల్మనాలజీ విభాగం వారి నేతృత్వంలో ప్రొఫెసర్ డా.రామకృష్ణారెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎ.రాకేష్ రెడ్డి,ల నేతృత్వంలోని వైద్య బృందం రోగికి పలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత ఊపిరితిత్తులలో చిన్న ఎముక ముక్క చిక్కుకొన్నట్లు తేల్చారు.రోగికి విషయం చెప్పి విచారించిన వేళ రెండు సంవత్సరముల క్రితం తాను ఒక రోజు మాంసాహారం తీసుకొన్నానని దాని ప్రక్క రోజు నుండి ఈ సమస్య తలెత్తినట్లు తెలియజేశారు.ఈ నేపథ్యంలో పల్మనాలజీ వైద్య బృందంతో పాటూ శస్త్ర చికిత్సలో నిపుణులైన సర్జన్స్ సహకారంతో ఊపిరి తిత్తులలో రెండేళ్ల క్రితం ఇరుక్కొన్న ఎముక ముక్కను సురక్షితంగా తొలగించి అవసరమైన చికిత్స అందించారు.దీంతో రోగి పూర్తిగా రెండేళ్ల నుండి పడుతున్న ఇబ్బందుల నుండి విముక్తి పొందాడని వైద్యులు తెలిపారు.ఇలా అసాధారణ పరిస్థితుల లో ఏర్పడే ఇలాంటి సంఘటనల కారణంగా వైద్య పరమైన ఇబ్బందులు అరుదుగా ఏర్పడుతుంటాయని చికిత్స అందించిన వైద్య బృందం అభివర్ణించింది.ఇలాంటి అరుదైన వైద్య పరమైన ఆరోగ్య సమస్యకు మూల కారణం కనుగొని అవసరమైన చికిత్స అందించడం కూడా ఎంతో క్లిష్టమైనదని అందుకే నిపుణులైన వైద్యుల ద్వారానే చికిత్స అందించడం సాధ్యపుడుతుందని వారు వాఖ్యానించారు.

# కార్యకర్తల కష్టం తెలిసిన వ్యక్తి మహేష్ కుమార్ గౌడ్.

ఐరేని సందీప్



**కామారెడ్డి,మే24(సూర్యరేఖ)** కార్యకర్తల కష్టం తెలిసిన వ్యక్తి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అని కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరిని సందీప్ అన్నారు.కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాల యంలో ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐరేని సందీప్ మాట్లాడుతూ... బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాజకీయ ప్రస్థానం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఆదర్శమని పేర్కొన్నారు. సాధారణ కార్యకర్త స్థాయి నుంచి విద్యార్థి దశలోనే ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన,యూత్ కాంగ్రెస్ సెక్రటరీగా, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఎమ్మెల్సీగా పలు కీలక బాధ్యతలను విజయవంతంగా నిర్వహించి ,ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షుడిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు.అలాగే ప్రజా ప్రభుత్వానికి, పార్టీ యంత్రాంగానికి మధ్య సమన్వయ వారధిగా నిలుస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మహేష్ కుమార్ గౌడ్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అంజాద్,సత్యం,ఆన్వార్, లడ్డు,కో-ఆప్షన్ సభ్యులు ముబాషీర్ అలీ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజాగౌడ్,ఇప్ప శ్రీనివాస్, పర్వేజ్,తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ లో బీఎల్ఓల పాత్ర కీలకం..

మాజీ మంత్రి,ఎస్ఐఆర్ జోనల్ ఇంచార్జ్ మర్రి శశిధర్ రెడ్డి





**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)** స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ప్రక్రియలో బీఎల్ఓల పాత్ర కీలకమని మాజీ మంత్రి,ఎస్ఐఆర్ జోనల్ ఇంచార్జ్ మర్రి శశిధర్ రెడ్డి అన్నారు.భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ అసెంబ్లీ బీఎల్ఏ 2 సమావేశంను రాజేంద్రనగర్ అసెంబ్లీ ఎస్ఐఆర్ కన్వీనర్ మల్లేష్ యాదవ్ అధ్యక్షతన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సీ రివిజన్)కార్యక్రమం పీఆర్ ప్యాలెస్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ లెవల్ ఆఫీసర్లు కీలక పాత్ర పోషిస్తారన్నారు.బీఎల్ఓలు ప్రతి ఇంటికి కనీసం మూడుసార్లు వెళ్లి,ప్రతి ఓటరు వివరాలను వ్యక్తిగతంగా ధృవీకరిస్తారన్నారు. ఇప్పటికే ఓటరుగా ఉన్నవారు తమ వివరాలను ధృవీకరించుకోవడానికి,కొత్త ఓటర్లు నమోదు కోసం ఫారం 6నింపాలని, లేదంటే తొలగించడానికి, మార్పులు చేర్పులకోసం ప్రత్యేక ఫారాలను నింపాలన్నారు.ఈసీ చివరిసారిగా 2002-2004 మధ్య చాలా రాష్ట్రాల్లో ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహించదని వివరించారు.ఆ రివిజన్ ను కూడా ఇప్పుడు పరిగణనలోకి తీసుకుని పోల్చి చూస్తారన్నారు.చివరి ఇంటెన్సివ్ రివిజన్ జాబితాలో తమ పేర్లు లేనివారు,వారి తల్లిదండ్రుల పేర్లు లేనివారు తమ భారత పౌరసత్వం,వయస్సును రుజువు చేసే పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని అన్నారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురించిన తర్వాత అభ్యంతరాలు,ఫిర్యాదులను స్వీకరించి, విచారించి,పరిష్కరిస్తారన్నారు.అన్ని అభ్యంతరాలు పరిష్కరించిన తర్వాత తుది ఓటరు జాబితాను ప్రచురిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐఆర్ జోనల్ ఇంచార్జ్ మర్రి శశిధర్ రెడ్డి,తోకల శ్రీనివాస్ రెడ్డి,మల్లారెడ్డి, వై.శ్రీధర్,మేకల వనితరెడ్డి కొమురయ్య, బొక్క బాల్ రెడ్డి,విజయ్ కుమార్, సదానంద్,కడెం సుధాకర్,జయానంద్ రెడ్డి,బాబురావు,నిఖిల్,విక్రమ్ చారి, రవి,వెంకటేష్,సందీప్ ముదిరాజ్, ఆనంద్,వెంకట్ రెడ్డి,సురేందర్,శ్రీనివాస్ రెడ్డి,రాకేష్ గౌడ్,పద్మావతి,సరిత రెడ్డి,అనురాధ, కవిత,స్వప్నరెడ్డి, అమర్ ,శ్రీనివాస్,విజయ్,శివ,షేక్ బాషా, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ లో రాణించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేత...

నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజుయాదవ్




**నర్సాపూర్,మే24(సూర్యరేఖ)** నర్సాపూర్ నియోజకవర్గంలో సమ్మర్ క్యాంపులో భాగంగా పిల్లలకి కిక్ బాక్సింగ్లో శిక్షణ రాష్ట్రస్థాయి సెలక్షన్ కి ఎంపికైన విద్యార్థులను ముఖ్యఅతిథిగా వస్తుంది హాజరైన నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజు యాదవ్ ప్రత్యేకంగా అభినందించారు.. సెల్ ఫోన్ కు బానిస కాకుండా ఇలాంటి క్రీడల్లో రాణించి మంచి ప్రతిభ కనబరిచినందుకు పిల్లలని ప్రత్యేకంగా అభినందించారు.శిక్షణ ఇప్పించి విద్యార్థులను చక్కని ప్రతిభ కనబరిచేలాగా తీర్చిదిద్దిన మాస్టర్ నాగరాజు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్ మాట్లాడుతూ...విద్యార్థులు ఇలానే చక్కని ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో కూడా విజయం సాధించి నర్సాపూర్ పట్టణానికి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నరసాపురం మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ-రాజుయాదవ్, వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్,కౌన్సిలర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం..

తెదేపా పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్



**మందమర్రి,మే24(సూర్యరేఖ)** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఈనెల 27,28 తేదీల్లో నిర్వహించనున్న వర్చువల్ మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ సంజయ్ కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో జరిగే వర్చువల్ మహానాడును తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన కార్యక్రమంగా నిలిపేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు.ఎన్టీఆర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ వేడుకలు వేదిక కావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ జిల్లా అధ్యక్షులు అక్కపాక తిరుపతి,టౌన్ అధ్యక్షులు సంపత్,సంధ్య,సత్యనారాయణ, సుగుణ,కవిత,రంగనాథ్, భాగ్య, రజిత,పరిపల్లి శ్రీనివాస్,రాజేష్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాలు తనిఖీ..



**జన్నారం,మే24(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం 6గంటలకు స్థానిక పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు.గాంజా,డ్రక్స్ రవాణా జరుగుతున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా,డిసిపి భాస్కర్,ఏసిపి ప్రకాష్,ల ఆదేశాలసారం లక్షట్టిపెట్ సిఐ రమణమూర్తి,జన్నారం ఎస్సైఉదయ్ కిరణ్ తమ సిబ్బందితో కలిసి జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు.తదానంతరం అంబేద్కర్ చౌక్ నుండి మస్జిద్,ఎయిర్టెల్ టవర్,మేదరి వాడకాలనీ నుండి బస్టాండ్ వరకు కవాతు నిర్వహించడం జరిగింది.

## ఘనంగా పేరువంచ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**దామరగిద్ద,మే24(సూర్యరేఖ)**పేరువంచ హైస్కూల్లో 2000-2001 వరకు పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ గురువులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.26 ఏళ్లకు ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు పరిచయం చేసుకుంటూ అలనాటి తీపి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు.ఒకే తరగతి గదిలో చదువుకున్న వారంతా ఉద్యోగం, వ్యాపారం తదితర రంగాల్లో స్థిరపడ్డ వారంతా కలుసుకొని యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్నేహానికి గుర్తుగా వారు వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఆనాటి గురువులు వేసిన బలమైన పునాదుల వల్లే తాము జీవితంలో స్థిరపడ్డామని పూర్వ విద్యార్థులు గర్వాంగా గురువుల ముందు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో గురువుల చేత జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం చనిపోయిన గురువులు,తోటి మిత్రుల ఆత్మశాంతి కోసం రెండు నిముషాలు మౌనం పాటించారు. పాటలతో సభ సందడిగా మారింది.ఈసందర్భంగా ఆనాటి గురువులు వెంకట్ రెడ్డి శంబులింగం శాలవాలతో ఘనంగా సన్మానించారు.

# నియోజకవర్గంలో అన్ని చెరువులను సంరక్షించాలి..









రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కేవలం కొన్ని చెరువులనే కాపాడాలని కోరడమేంటి. .

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే మిగిలిన చెరువులను గాలికి వదిలేశారా..?

విమర్శించిన మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి

**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)** అక్రమ ఆక్రమణల విషయంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తీరు అస్పష్టంగా ఉందని,ఆయన కేవలం కొన్ని చెరువుల సంరక్షణకు మాత్రమే ప్రాధాన్యతను ఇస్తున్నారని ,మిగిలిన ఆక్రమణలను గాలికి వదిలేస్తున్నారని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ప్రశ్నించారు.రాజేంద్రనగర్ అసెంబ్లీ స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ చెరువుల ఆక్రమణల విషయంలో చూపుతున్న ఎంపిక ధోరణిని తీవ్రంగా ప్రశ్నించారు.ఇటీవల ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసి కేవలం కొన్ని చెరువుల గురించి మాత్రమే ఫిర్యాదులు ఇచ్చారని,నియోజకవర్గంలో దాదాపు 25చెరువులు ఆక్రమణలు,విధ్వంసానికి గురవుతున్నాయని అన్నారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...స్థానిక ఎమ్మెల్యే వాస్తవాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.పల్లె చెరువు సమీపంలో పెద్ద ఎత్తున భూములు కొంతమంది ఆక్రమించారని స్థానికులు చెబుతున్నారన్నారు.అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు.ఫిరంగి నాలా కూడా ఆక్రమణలకు గురైందని,అలాగే ఇటీవల శంషాబాద్ సర్వే నెంబర్ 725లో సుమారు 100ఎకరాల భూమిని కొంతమంది బిల్డర్లు ఆక్రమించారని ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు.ఈ అంశాలపై ఇప్పటివరకు ఒక్క గంభీరమైన ఫిర్యాదు కూడా నమోదు కాలేదని ప్రజలు అంటున్నారన్నారు. అదేవిధంగా సాతంరాయిలోని పవిత్ర సీతారామ ఆలయ భూములు కూడా కొంతమంది వ్యాపారవేత్తల చేత ఆక్రమించబడ్డాయని సమాచారం ఉన్నప్పటికీ అధికారులు మౌనం పాటిస్తున్నారని ఆరోపించారు.గగన్‌పహాడ్ ప్రాంతంలోని మామిడికుంట కూడా స్థానిక కంపెనీ యజమానుల ఆక్రమణలకు గురవుతున్నాయని,కానీ ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.రాజకీయ పక్షపాతం లేకుండా అన్ని అక్రమ ఆక్రమణలపై సమానంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు.ఎమ్మెల్యేను ప్రశ్నించినా,వ్యతిరేకంగా మాట్లాడినా వారిపై మానసికంగా,ఆర్థికంగా ఒత్తిడి తీసుకువస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు.రాజేంద్రనగర్ ప్రజలు పారదర్శకత, న్యాయం, చెరువులు,దేవాలయ భూములు,ప్రభుత్వ స్థలాలను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.గతంలోనే తాము ప్రభుత్వ అధికారులు సర్వే చేసినా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రజల పక్షాన ప్రశ్నించినట్లు తెలిపారు.నిన్న మొన్న వెలుగులోకి వచ్చిన రూ.వెయ్యి కోట్ల భూ కుంభకోణంపై ఇంతవరకు మీరు నోరు మెదపలేదన్నారు.ఇది ఎవరి కనుసన్నల్లో జరిగిందని ప్రశ్నించారు.ఎవరెవరి ప్రమేయం ఉంది,ఎవరెవరికి ఎంత వాటా ముట్టిందని ప్రజల తరపున ప్రశ్నిస్తున్నామన్నారు.అంతేకాకుండా అన్ని చెరువు పై పూర్తి స్థాయి సర్వే నిర్వహించి ఆక్రమణల జాబితా విడుదల చేయాలని,ప్రభుత్వ భూముల రక్షణ కోసం ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని,ఆక్రమణలకు పాల్పడిన వారిపై రాజకీయ సంబంధాలు చూడకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,చెరువులు పునరుద్ధరణ మరియు శుభ్రత కార్యక్రమాలను వెంటనే ప్రారంభించాలని,ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఫిర్యాదు వ్యవస్థను ఏర్పాటు చేయాలని,ఆలయ భూములు,చెరువుల రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచాలని,స్థానిక ప్రజాప్రతినిధులు ప్రతి నెల ప్రజలతో సమావేశమై సమస్యలపై నివేదిక ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి..

రాబోయేది బీఆర్ఎస్ పార్టీ పాలనే

రాజేంద్రనగర్ లో కార్తీక్ రెడ్డి సమక్షంలో బీజేపీ,కాంగ్రెస్ పార్టీల నుంచి పలువురి చేరికలు





**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)** రాష్ట్రంలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని,రాబోయేది బీఆర్ఎస్ పార్టీ పాలనే అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు.మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,ల సమర్థవంతమైన నాయకత్వానికి ఆకర్షితులై కాటేదాన్ ప్రాంతం నుంచి భారీ సంఖ్యలో నాయకులు,యువత కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.సాయిబాబానగర్,స్టేషన్ బుద్వేల్ ప్రాంతానికి చెందిన ముఖ్యనాయకులు,యువ నాయకులు గులాబీ కండువా కప్పుకుని బీఆర్ఎస్ పార్టీలో చేరారు.వీరందరికీ సబితాఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డిలు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...రాజేంద్రనగర్ నియోజకవర్గ భవిష్యత్తు,ఈ ప్రాంత అభివృద్ధి యువత చేతుల్లోనేఉందని, కాటేదాన్, సాయిబాబానగర్,స్టేషన్ బుద్వేల్ ప్రాంతం నుంచి ఇంతటి భారీ సంఖ్యలో యువశక్తి మన బీఆర్ఎస్ పార్టీలోకి రావడం చూస్తుంటే చాలా గర్వంగా ఉందన్నారు.రాజకీయాల్లో మార్పు తీసుకురావాలన్నా,ప్రజా సమస్యలపై పోరాడాలన్నా యువత పాత్రే కీలకమని,పార్టీలో చేరిన ప్రతి ఒక్క యువకుడికి తాను ఒక్కటే నమ్మకం ఇస్తున్నానని,పార్టీ కేడర్ కు ఏ కష్టం వచ్చినా,ఏ సమస్య ఎదురైనా వెనుక ఉంటానని,యువతకు పవర్‌ఫుల్ సపోర్ట్‌గా,ప్రతి అడుగులో తోడుగా నిలబడతానన్నారు.మనమంతా ఒక కుటుంబంలా కలిసికట్టుగా ముందుకు సాగుదామని,ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పనిచేస్తూ,రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని తిరుగులేని శక్తిగా మార్చడంలో అంతా సింహభాగం వహించాలన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్క యువ నాయకుడికి పార్టీలో తగిన గుర్తింపు, ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందన్నారు.ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ..మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి,యువ నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అండదండలతో రాజేంద్రనగర్ సర్కిల్లో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతోందని అన్నారు. సాయిబాబానగర్,స్టేషన్ బద్వేల్ ప్రాంతం నుండి ఇంత పెద్ద సంఖ్యలో ముఖ్య నాయకులు,యువత పార్టీలోకి రావడం శుభపరిణామ న్నారు.చేరిన ప్రతి ఒక్కరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని,ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.నాయకత్వ బలోపేతానికి కార్యకర్తలు సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.పార్టీలో చేరినవారిలో శ్రీకాంత్,శ్రీను, మోహన్, రాజు,బాల్ రాజ్,ప్రసాద్,నవీన్ కుమార్,హరీష్,శ్రీకాంత్ యాదవ్,రాకేష్ యాదవ్,నాని ముదిరాజ్,లక్ష్మి, మాధురి, ప్రియాంక,రత్నమ్మ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్,రాము యాదవ్,రాజేష్ యాదవ్,కొంపల్లిజగదీష్, భాస్కర్, వెంకటరమణ, అశోక్ కుమార్,రిషి ,సంతోష్,ప్రవీణ్, రామకృష్ణ, ఆనంద్, అనిల్,చిన్న,నాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ నాగేశ్వరరావును వేధించడం బాధాకరం..

ఖండించిన ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీధర్



**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)** విద్యావేత్త రాజకీయ జ్ఞాని,రాజకీయ విశ్లేషకుడు,మాజీ ప్రజా ప్రతినిధి, దేశంలోనే గర్వించదగ్గ ముఖ్యమైన సీనియర్ పాత్రికేయుడు, పార్టీలకతీ తంగా సమాజంలో ఉన్న అన్ని ప్రజాసంఘాల మద్దతుతో ఎమ్మెల్సీగా గెలిచి ప్రజలకు మంచి చేసిన వ్యక్తి ప్రొఫెసర్ నాగేశ్వరరావు అని,అలాంటి వ్యక్తిని ఆంధ్రప్రదేశ్లోని కొందరు వేధించడాన్ని ఖండిస్తున్నామని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొడ్డు శ్రీధర్ స్పష్టం చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ..అధికార ప్రతిపక్ష రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా సిద్ధాంతపరమైన విశ్లేషణాత్మకమైన రాజకీయ విమర్శలను భారతదేశ చట్టాల పరిధిలో విమర్శిస్తూ అంతిమంగా ప్రజలకు మంచి చేయాలని చూసే గొప్ప మనిషి అని వ్యాఖ్యానించారు. మంచి జరగాలనే గొప్ప సంకల్పంతో ప్రతినిత్యం ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తున్న పోరాట యోధుడని కొనియాడారు.ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఏ రోజు కూడా బయటికి వచ్చి తాను వైశ్యున్ని అని ఎప్పుడు చెప్పలేదని,కులం ఇంటిలో ఉంచి బయట కేవలం సమాజం అనే కులంతో బతుకుతున్న గొప్ప వ్యక్తి అని,ఇలాంటి వ్యక్తిని వేధించడం కూడా సమాజానికి మంచి కాదన్నారు.ఈ విషయమై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం స్పందించి సోషల్ మీడియా వేదికగా వేధిస్తున్న అల్లరి మూకల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎన్నో జన్మల బంధం కలిసి చదువుకోవటం

మరలా కలవడం..

ఘనంగా పేరువంచ పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**ఖమ్మం,మే24(సూర్యరేఖ):** పేరువంచ హైస్కూల్‌లో 1993 నుండి 1996 వరకు పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ గురువులను ఆహ్వానించి ఘనంగా సన్మానించుకున్నారు.ఈ సందర్భంగా చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.ఆనాటి గురువులు వేసిన బలమైన పునాదుల వల్లే తాము జీవితంలో స్థిరపడ్డామని పూర్వ విద్యార్థులు గర్వంగా గురువుల ముందు పేర్కొన్నారు.కార్యక్రమాన్ని గురువుల చేత జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.అనంతరం చనిపోయిన గురువులు,తోటి మిత్రుల ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. మండుటెండల ను దృష్టిలో ఉంచుకొని అతిథులకు జ్యూసులు అందించగా,అనంతరం వివిధ రకాల వంటకాలతో విందు ఏర్పాటు చేసి ఐస్‌క్రీమ్‌ను కూడా అందించారు.పాటలతో సభ సందడిగా మారింది.ఈ సందర్భంగా ఆనాటి గురువులు కాకర్ల రంగారావు,వెంకటేశ్వర రెడ్డి,వెంకట అప్పారావు,స్థానిక హైస్కూల్ హెచ్ఎం మౌలానా లను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమంటోలు అందించారు.ఈ కార్యక్రమంలో వణుకూరి ప్రభాకర్ రెడ్డి,పరిమి సీతారాములు,పాశం శ్రీనివాసరావు,చిత్తలూరి నరేష్,అంకిరెడ్డి వెంకటరెడ్డి,జనార్ధన్,అశోక్,నవీన్,రాందాస్,కీసరి ఉమా,రజిత,కృష్ణవేణి, వెంకట నిర్మల,శైలజ,కమలమ్మ,సునీత,కవిత తదితరులు పాల్గొన్నారు.

## సరిత తిరుపతయ్యకు శుభాకాంక్షలు తెలిపిన కురుమ సంఘం నాయకులు



**రాజేంద్రనగర్,మే24( సూర్యరేఖ)** తెలంగాణ గొర్రెలు,మేకల అభివృద్ధి సహకార సమైక్య చైర్మెన్ ను హైదరాబాద్ పాలమూ రు కురుమ సంఘం జంటనగరాల అధ్యక్షులు, కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్,ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షు లు మందారం కృష్ణల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ప్యానెల్ 2 తరుపున బాధ్యతలు స్వీకరించిన సరిత తిరుపతియ్యకు వారి కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే రాబోవు 27,28వ తేదీల్లో బక్రీద్ పండుగ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా నుండి వచ్చి గొర్రెల వ్యాపారం చేసుకుని గొర్ల కాపర్లకు అనేక విధాలుగా అక్కడ ఉన్న స్థానికులు ఇబ్బందులు సమస్యలు వారికి వివరించారు.ఈ మేరకు వారు సానుకూలంగా స్పందించారు.ఏసీపీకి ఫోన్ చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ప్యానెల్ 2 నాయకులు దొడ్డి శ్రీనాథ్,కారికే సత్యనారాయణ,మాదారం కృష్ణ,కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్,చిన్న పల్లి సురేష్,అశోక్,అడికే సంతోష్,కారికే సాయి,రమేష్ కురుమ,పూజారి ప్రవీణ్,ఐలేష్,ఉప్పల్ శ్రీను,పోచయ్య,శ్రీనివాస్,రాజు,రవి,ఆనంద్,శంకర్,శేఖర్,కిరణ్,నరేష్,రిషి, రామ్,కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తిన్నదంతా కక్కిస్తాం ..


హైడ్రా కమిషనర్ కు ఏం ఫిర్యాదు చేయాలో నేను చెప్తా..!
ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అవినీతి అక్రమాలను బయటపెడతాం..
ఏదో ఒకటి రెండు చెరువుల గురించి ఫిర్యాదు చేసి చేతులు దులుపుకుంటే ఎలా..
రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అక్రమాలు ఎన్నో
అన్నింటిని ఒక్కొక్కటిగా బయట పెడుతా..
రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక




**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)**ఎరాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ 20 ఏళ్ల తరువాత చెరువులను సంరక్షణకు పూనుకోవడం విడ్డూరంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్,భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ప్రకాష్ గౌడ్ హయాంలో నియోజకవర్గంలో అనేక చెరువులు, కుంటలు,ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతమైనా ఇప్పటి వరకు నోరు మెదపలేదని,ఇప్పుడు ఏకంగా హైడ్రా కమిషనర్ ను కలిసి ఏదో ఒకటి రెండు చెరువులను కాపాడాలని కోరడం తీవ్ర ఆశ్చర్యానికి గురి చేసిందని ఆయన చురకలు అంటించారు.ఎమ్మెల్యే ఇంత కాలానికి చెరువులను కాపాడాలంటూ కోరడం వెనుక ఏదో బలమైన కారణం ఉందని ఆయన వ్యాఖ్యానించారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన సమావేశంలో తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గంలో చాలా చోట్ల ప్రభుత్వ భూములు,చెరువులు,ఆక్రమణలు,కబ్జాల గురయ్యాయన్నారు.20 సంవత్సరాల నుంచి రాని శ్రద్ధ చెరువులు,కుంటలను కాపాడాలని చెప్పడం సంతోషమన్నారు.ఇప్పటి వరకు ఎమ్మెల్యే తలుచుకుంటే రాజేంద్రనగర్ లో ఉన్న అన్ని చెరువులు అభివృద్ధి చేయడం నియోజకవర్గం దాదాపు అన్ని చెరువులు,ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని మండిపడ్డారు.దాదాపు 20 సంవత్సరాల నుంచి నువ్వు ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో పని చేస్తూ కనీస అవగాహన కూడా లేకపోవడం చాలా ఆశ్చర్యంగా ఉందని అన్నారు.తాను శంషాబాద్ లో జరుగుతున్న భూ కుంభకోణాలను ఆధారాలతో సహా బయట పెడుతుండటంతో ఏ విధంగానైనా అణిచివేయాలని భయపెట్టాలని కుట్ర చేస్తున్నారన్నారు.ఇలాంటి ప్రయత్నాలకు ఎవ్వరు భయపడే వాళ్ళు లేరని,గుర్తుంచుకోవాలని ప్రకాష్ గౌడ్ ను హెచ్చరించారు.ఎమ్మెల్యే చేసే పిచ్చి ప్రయత్నాలకు తాను భయపడబోయేది లేదన్నారు.గతంలో 1987 సంవత్సరంలో తన తాత కొన్న భూమి వ్యవసాయ భూమి ఉందని, అన్యాయంగా తప్పుడు ఆరోపణలు దృష్ట్యా పోలీసుల అండదండలతో తన కుటుంబసభ్యుల భూములను ఫ్యాక్టరీని కూల్చడం జరిగిందన్నారు.తమ తాతకున్న వ్యవసాయ భూమి అప్పట్లో తాత వ్యవసాయం చేయడం జరిగిందన్నారు.అనంతరం డెవలప్మెంట్ అయి ఆ భూములు ఆ భూములను కొన్ని షెడ్లేసి ఫ్యాక్టరీలను నిర్మించి చేయడం జరిగిందన్నారు.భూమి ఎఫ్టిఎల్ ఉంది,బఫర్ లో ఉందని అన్యాయంగా షెడ్లని కూల్చడం,అందులో ఎమ్మెల్యే హస్తం ఉందని తనకు తెలుసని అన్నారు.రాజకీయ కక్ష సాధింపులో భాగంగా తమ భూములను కూడా కూలగొట్టే ప్రయత్నం చేశావన్నారు.సరే చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది,తమకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని,తాము కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు.ఆ కేసు ఇప్పటికీ కూడా పెండింగ్లో ఉందన్నారు.నువ్వు ఏం చేస్తున్నావు,వదిలేసి హైడ్రాకు తనపై ఫిర్యాదు చేయడం అన్నట్లుగా చేస్తూ తనను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నావని,కానీ ఎమ్మెల్యేకు భయపడే వారు ఇక్కడ ఎవ్వరు లేరని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.తాను అక్రమాలు,అవినీతికి పాల్పడే వ్యక్తిని కాదని,భారతీయ జనతా పార్టీలో ఉండే ప్రతి ఒక్కరు ఎవ్వరు కూడా అవినీతి అక్రమాలను ఎవరు చేయరని సందర్భంగా ప్రకాష్ గౌడ్ కు నొక్కి చెప్పారు.హైడ్రాకి ఇయాల్సిన ఫిర్యాదుల గురించి తాను కూడా చెప్పినవి జత చేయాలని ఎమ్మెల్యేకు హితువు పలికారు.అందులో ప్రధానంగా టీఎన్జీఓఎస్ కాలనీలో పార్క్ స్థలం 1000 గజాలు కబ్జా చేసి అపార్ట్మెంట్లు కట్టి ఎమ్మెల్యే డ్రైవర్ పేరు మీద సేల్ డీడ్ చేసుకున్నావో అక్రమంగా అది కూలగొట్టాలని ఫిర్యాదు చేయాలన్నారు.అదేవిధంగా మైలార్ దేవుపల్లి సర్వే నెంబర్ 156/1 లో ప్రభుత్వ భూములను అక్రమంగా లేఅవుట్లు చేసి అమ్ముకున్నావని,దానిపై కూడా ఫిర్యాదు చేయాలని,ఘాన్సీమియాగూడ శంషాబాద్లో రైతుల భూములను అన్యాయంగా దౌర్జన్యం చేసి లాక్కొని గోల్డ్ స్టోన్ వ్యక్తితో కుమ్మక్కై కట్టిన అక్రమ గోదాన్లు ఉన్నాయి కదా అది కూల్చమని ఫిర్యాదులు ఇవ్వాలన్నారు.ప్రభుత్వ భూములు అక్రమాలలో ఎమ్మెల్యే హస్తం లేదా అని సూటిగా ప్రశ్నించారు.ఎక్కడైతే ప్రభుత్వ భూములు వ్యవసాయ భూములు,రైతు భూములు ఎక్కడైతే అక్రమాలు చేసినవన్నీ లిస్టు చేసి ఎమ్మెల్యేకు పంపుతానని,దమ్మంటే ఆ లిస్టును హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు అందజేయాలని తెలిపారు.తాము అభివృద్ధికి వ్యతిరేకం కాదని అన్నారు.పల్లె చెరువులో భూములు ఉన్నవాళ్లు ఏ కొన్ని ఏళ్ల నుంచి చెప్పులు అరిగేలా తిరిగితే వారికి న్యాయం చేయలేదని,సిగ్గు లేకుండా బీఆర్ఎస్ లో చేరావని,మినీ ట్యాంక్ బండ్ చేయిస్తానని మాటిచ్చి మరి భూ స్వాములకు ఏం న్యాయం చేశావని,వాళ్లకు డబ్బులు ఇప్పించి తగిన న్యాయం ఎందుకు చేయలేదని మండిపడ్డారు.అధికారంలో ఉన్నావు కదా నీకేం చేతకాలేదా అని ప్రశ్నించారు.ఇప్పటి నుంచి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అవినీతి అక్రమాలను బయటపెడతామని,ఆయన తిన్న ప్రజల సొమ్ము అంతా కక్కిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ నారా గూడెం మల్లా రెడ్డి,మల్లేష్ యాదవ్,గోల్కొండ ఇంచార్జ్ వై.శ్రీధర్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొమురయ్య,బొక్క బాల్ రెడ్డి,విజయ్ కుమార్,సందీప్,నిఖిల్,డివిజన్ల అధ్యక్షులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి మహిళా వారోత్సవాలు






**రంగారెడ్డి జిల్లా,మే24(సూర్యరేఖ)**ఈనెల 25నుండి 30వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు .ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా సంక్షేమం,స్వయం సహాయక సంఘాల అభివృద్ధి,పోషకాహారం,బాల్య వివాహాల నిర్మూలన,మహిళల భద్రత,ఉపాధి అవకాశాల పెంపు వంటి అంశాలపై ఈ నెల 25వ తేదీ నుండి 30వ తేదీ వరకు నిర్వహించనున్న మహిళా వారోత్సవాలు నిర్వహణపై జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి,జిల్లా అధికారులు,థీమ్ నోడల్ అధికారులు,తహశీల్దార్ లు,ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.మహిళా సంఘాల ఆర్థిక సాధికారత, అంగన్వాడీ సేవల బలోపేతం,మహిళల భద్రత,బాలికల అభివృద్ధి,వృద్ధ మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఈ నెల 25 వ తేదీన గ్రామ,మండల స్థాయిలో మహిళా సంఘాల కోసం నిర్మించనున్న ఐఎంఎస్ భవనాలకు భూమిపూజలు,శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. అదే రోజు పోషకాహార మిషన్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల ప్రారంభోత్సవాలు,కొత్త భవనాలకు శంకుస్థాపనలు చేపట్టాలని సూచించారు.స్థానికంగా లభించే పోషకాహార పదార్థాలతో ప్రదర్శనలు,వంటల పోటీలు నిర్వహించి పోషకాహారంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు.గర్భిణీలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.26 వ తేదీన మహిళా సంఘాలకు ఆర్థిక వనరులు కల్పించే లక్ష్యంతో ఆర్టీసీ బస్సుల ప్రారంభ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.అదే రోజు బాల్య వివాహ రహిత తెలంగాణ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహం-బతుకు ఆగం నినాదంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.గ్రామాల్లో బాల్య వివాహాలపై ప్రత్యేక ప్రచారం,హెల్ప్లైన్ నంబర్లు 181,1098 ప్రచారం,గ్రామ పంచాయతీ తీర్మానాల ప్రదర్శన చేపట్టాలని ఆదేశించారు.27 వ తేదీన మహిళా సంఘాల ఆదాయ వనరుల పెంపు కోసం సోలార్ ప్లాంట్ల ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు.మండల సమాఖ్యలు,ఏరియా లెవల్ ఫెడరేషన్ల ప్రత్యేక సర్వసభ్య సమావేశాలు నిర్వహించి వివిధ పథకాల పురోగతిని సమీక్షించాలని సూచించారు.అలాగే ఉద్యోగ ప్రదేశాల్లో మహిళల భద్రతకు సంబంధించిన పోష్ చట్టంపై అవగాహన సదస్సులు,అంతర్గత కమిటీలకు శిక్షణ కార్యక్రమాలు,షీ-బాక్స్ పోర్టల్పై అవగాహన కల్పించాలని తెలిపారు.29 వ తేదీన మహిళా సంఘాలకు రుణమేళాలు,జీవనోపాధి యూనిట్ల గ్రౌండింగ్ కార్యక్రమాలు,పౌల్ట్రీ యూనిట్లు,వ్యవసాయ,స్వయం ఉపాధి పథకాల పంపిణీ చేపట్టాలని ఆదేశించారు. మిగిలిన అర్హ మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు ,బాలికలను సంఘాలలో చేర్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.వృద్ధ మహిళా సంఘాలతో పరస్పర సమావేశాలు నిర్వహించి ఆరోగ్యం,ఆర్థిక భద్రత,సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.30వ తేదీన ఉల్లాస్ కార్యక్రమంలో అక్షరాస్యత సాధించిన మహిళలను సన్మానించనున్నారు.స్నేహ బాలికల కోసం మాక్ పార్లమెంట్ కార్యక్రమాలు నిర్వహించి నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని సూచించారు.అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా పిల్లల నమోదు,యూనిఫామ్ల పంపిణీ,విద్యారంభ ధృవపత్రాల జారీ,అంగన్వాడీ కేంద్రాల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.జిల్లా అధికారులు,ఎంపీడీవోలు,సంబంధిత శాఖల సిబ్బంది అన్ని కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి,పిడి డిఆర్డిఏ శ్రీలత,పిడి మెప్మా వెంకట నారాయణ,మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు ,ఎంపీడీఓలు, సిడిపిఓలు,థీమ్ నోడల్ అధికారులు,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హిమాయత్ సాగర్ ఎఫ్టీఎల్,బఫర్ జోన్లలో అక్రమ బోర్వెల్లపై జలమండలి చర్యలు..

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు
ఎఫ్టీఎల్ నంబర్లు 33,34 వద్ద రెండు అక్రమ బోర్వెల్లు గుర్తింపు..
భవిష్యత్తులో అక్రమాలపై కఠిన చర్యలకు అధికారులకు ఆదేశాలు..



**రాజేంద్రనగర్,మే24(సూర్యరేఖ)** జలమండలి దృష్టికి హిమాయత్ సాగర్ సరస్సు ఎఫ్టీఎల్,బఫర్ జోన్ పరిధిలో కొందరు వ్యక్తులు అక్రమంగా బోర్వెల్లు తవ్వి భూగర్భ జలాలను వాణిజ్య అవసరాల కోసం ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న విషయం వచ్చిన నేపథ్యంలో జలమండలి చర్యలు ప్రారంభించింది .ఈ మేరకు హిమాయత్ సాగర్ గ్రామ సమీపంలోని ఎఫ్టీఎల్ నంబర్లు 33,34 పరిధిలో తనిఖీలు నిర్వహించగా,అక్రమంగా ఏర్పాటు చేసిన రెండు బోర్వెల్ లు,నీటి సరఫరా వ్యాపారానికి వినియోగిస్తున్న ఒక నిల్వ ట్యాంక్ను గుర్తించారు.ఈ వ్యవహారంపై సంబంధిత వ్యక్తి బుచ్చిబాబుపై రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్లో అక్రమ వాణిజ్య నీటి కార్యకలాపాలు నిర్వహించినందుకు భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 303(2) ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.అలాగే భవిష్యత్తులో హిమాయత్ సాగర్ ఎఫ్టీఎల్,బఫర్ జోన్లలో ఇలాంటి అక్రమ బోర్వెల్ల తవ్వకం,భూగర్భ జలాల వినియోగం లేదా వాణిజ్య నీటి సరఫరా కార్యకలాపాలు గుర్తించిన పక్షంలో తక్షణ చర్యలు తీసుకోవాలని మొయినాబాద్,శంషాబాద్, రాజేంద్రనగర్ మండలాల తహసీల్దార్లకు జలమండలి సమాచారం పంపింది.వాల్టా చట్టంతో పాటు అమల్లో ఉన్న ఇతర చట్టాల ప్రకారం సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేసినట్లు జలమండలి వెల్లడించింది

## ప్రతీ ఒక్కరూ సభ్యత్వ నమోదులో భాగస్వామి కావాలి..



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజూరాబాద్ :** సభ్యత్వ నమోదులో ప్రతీ ఒక్కరూ భాగస్వామి కావాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సూచించారు. హుజురాబాద్ పట్టణంలోని కేసీ క్యాంప్ కార్యాలయంలో ఆయన ముఖ్య కార్యకర్తలతో సభ్యత్వ నమోదుపై ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతీ గ్రామం, ప్రతీ బూత్ స్థాయికి తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో బీఆర్ఎస్పై ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అలాగే పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో హుజురాబాద్ మండలం, జమ్మికుంట మండలం, కమలాపూర్ మండలం, వీణవంక మండలం, ఇల్లంతకుంట మండలం, హుజురాబాద్ పట్టణ, జమ్మికుంట పట్టణానికి చెందిన పార్టీ సమన్వయ కమిటీ పాల్గొన్నారు.

## జాఫర్ఖాన్పేటలో భారీ అగ్నిప్రమాదం.. గ్రామస్తుల అప్రమత్తతో తప్పిన పెనుప్రమాదం



**కాల్వశ్రీరాంపూర్ :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని జాఫర్ఖాన్పేటలో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామ శివారులోని పంట పొలాల్లో కొయ్యకాలుకు మంట పెట్టడంతో భారీగా మంటలు చెలరేగి వరి పొలాలంతా వ్యాపించాయి. సమీపంలో ఉన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రంవైపు, గ్రామ సమీపంలో ఉన్న ఇండ్లవైపు భారీ గా మంటలు చెలరేగాయి. దీంతో సర్పంచ్ యాదగిరి జ్యోత్స్న శ్రీనివాస్ తో పాటు గ్రామస్తులు తేరుకొని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. అటువైపు ఫైర్ ఇంజన్కు సమాచారమిచ్చారు. రెండు ఫైర్ ఇంజన్లతో పాటు గ్రామస్తులు, చుట్టుపక్కల ఉండి మంటలను అదుపులోకి తెచ్చారు. మరోవైపు ట్రాక్టర్ల సహాయంతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం చుట్టు మట్టి కుప్పలు పోసి మంటలు రాకుండా చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో పలువురు రైతులకు చెందిన వరి కొయ్యకాలుతో పాటు, విద్యుత్ వైర్లు, పైపులు, మోటార్లు మంటల్లో కాలి బూడిదయ్యాయి. ఈరవేన లస్మమ్మ కు చెందిన పూరి గుడిసెకు నిప్పంటుకుంది. వెంటనే మంటలను ఆర్పివేయడంతో పాక్షికంగా దగ్ధమైంది. రూ.లక్షల్లో ఆస్తినష్టం జరిగినట్లు గ్రామస్తులు వాపోయారు. వరికొయ్యకాలుకు నిప్పంటించిన వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ జ్యోత్స్న శ్రీనివాస్, గ్రామస్థులు కోరుతున్నారు.

## గీత కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి కొప్పుల : ఈశ్వర్



**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో తాటి వనాలు కాలిపోయిన నేపథ్యంలో గీత కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం ధర్మారం శివారులోని సలాంద్రి సమీపాన ఉన్న తాటి వనాలు అగ్ని ప్రమాదంలో ఆహుతయ్యాయి.





# కామాఖ్యా దేవి ఆలయంలో సూర్య-జ్యోతిక ప్రత్యేక పూజలు.. వైరల్ అవుతున్న స్టార్ కపుల్ ఫోటోలు

కోలీవుడ్‌లో అత్యంత అభిమానాన్ని సంపాదించిన జంటల్లో సూర్య--జ్యోతిక జంటకు ప్రత్యేక స్థానం ఉంది. తెరపై తమ అద్భుతమైన కెమిస్ట్రీతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ జంట, నిజ జీవితంలోనూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యక్తిగత జీవితాన్ని, కెరీర్‌ను సమతూకంగా కొనసాగిస్తూ అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.ప్రస్తుతం ఈ స్టార్ కపుల్ కెరీర్ పరంగా కూడా మంచి జోష్‌లో ఉన్నారు. ఇటీవల సూర్య నటించిన 'కరుప్పు' చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకోగా, జ్యోతిక ప్రధాన పాత్రలో నటించిన 'సిస్టం' సినిమా కూడా మంచి స్పందనను అందుకుంది. వరుస విజయాలతో ఫుల్ హ్యాపీగా ఉన్న ఈ జంట తాజాగా ఆధ్యాత్మిక యాత్రకు వెళ్లారు. దీనిలో భాగంగా సూర్య, జ్యోతిక కలిసి అస్సాంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కామాఖ్యా దేవి అమ్మవారి ఆలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం అక్కడ కొన్ని ప్రత్యేక ఫోటోలకు పోజులిచ్చారు. సాంప్రదాయ దుస్తుల్లో సూర్య, జ్యోతిక ఎంతో సింపుల్‌గా, ప్రశాంతంగా కనిపించారు. వీరిద్దరూ కలిసి దిగిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి. అభిమానులు కూడా ఈ ఫోటోలను పెద్ద ఎత్తున షేర్ చేస్తూ ప్రశంసలు కురిపిస్తున్నారు. "ఎవర్‌గ్రీన్ జంట", "సక్సెస్ తర్వాత దైవ దర్శనం చాలా మంచి విషయం", "ఇద్దరూ చాలా అందంగా ఉన్నారు", "ఇదే నిజమైన పవర్ కపుల్" అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే, సూర్య ప్రస్తుతం తన తదుపరి ప్రాజెక్టులతో బిజీగా ఉండగా, జ్యోతిక కూడా పలు కీలక కథలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఒకవైపు సినీ ప్రయాణం, మరోవైపు కుటుంబ జీవితం రెండింటినీ సమతూకంగా కొనసాగిస్తున్న ఈ స్టార్ జంట మరోసారి వార్తల్లో నిలిచింది.



# రాయలసీమ యాసలో అఖిల్ కొత్త ప్రయోగం.. 'లెనిన్'తో భారీ హిట్‌పై ఫుల్ ఫోకస్!


అక్కినేని యువ హీరో అఖిల్ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన ప్రాజెక్ట్‌గా భావిస్తున్న 'లెనిన్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇటీవల విడుదలైన టీజర్ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకోవడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రం ప్రత్యేకత ఏమిటంటే, కథ మొత్తం రాయలసీమ బ్యాక్‌డ్రాప్ నేపథ్యంలో సాగనుండటం. ముఖ్యంగా చిత్తూరు ప్రాంత జీవనశైలి, అక్కడి పరిస్థితులు, స్థానిక సంస్కృతిని ప్రధానంగా చూపించనున్నట్లు తెలుస్తోంది. కథలోని పాత్రల సహజత్వాన్ని ప్రేక్షకులకు దగ్గర చేయాలనే ఉద్దేశంతో దర్శకుడు యాసకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని సమాచారం. సినిమాలో ప్రధాన పాత్రల సంభాషణలు పూర్తిగా రాయలసీమ యాసలోనే ఉండనున్నాయి. ముఖ్యంగా అఖిల్ పాత్రకు కూడా అదే తరహా డైలాగ్ డెలివరీ ఉండబోతోందట. టీజర్‌లో అఖిల్ వాయిస్ కొంత భిన్నంగా అనిపించినా, సినిమాలో మాత్రం ఆయన స్వరానికే రాయలసీమ యాసను జోడించేలా ప్రత్యేకంగా వర్క్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటివరకు తన కెరీర్‌లో ఎక్కువగా క్లాస్, అర్బన్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించిన అఖిల్‌కు ఇది పూర్తిగా కొత్త ప్రయోగంగా భావిస్తున్నారు. రాయలసీమ యాసలో డైలాగ్స్ చెప్పడం, స్థానిక భాషా శైలిని అలవాటు చేసుకోవడం వంటి అంశాలపై అఖిల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో అందాల భామ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. అఖిల్-భాగ్యశ్రీ జంట మధ్య వచ్చే ప్రేమ సన్నివేశాలు సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ చాలా సహజంగా వచ్చిందని, ముఖ్యంగా ఎమోషనల్ మరియు లవ్ ట్రాక్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని సమాచారం. ఇక అఖిల్ ఈ సినిమాపై భారీ ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

# 'హల్లల్లల్లో'తో సోషల్ మీడియాలో పెద్ది మేనియా..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'పెద్ది' ప్రమోషన్స్ ప్రస్తుతం దేశవ్యాప్తంగా భారీ హైప్‌ను సృష్టిస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ట్రైలర్, తొలి రెండు పాటలు ప్రేక్షకుల్లో అంచనాలను పెంచగా.. ఇప్పుడు మూడో సాంగ్ 'హల్లల్లల్లో' వచ్చి సోషల్ మీడియాలో కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టింది. గత రెండు రోజులుగా ప్రోమోతోనే వైరల్ అయిన ఈ పాట.. తాజాగా పూర్తి వీడియో విడుదల కావడంతో మెగా అభిమానుల్లో మరింత జోష్ నింపింది. భోపాల్‌లో జరిగిన 'పెద్ది కీ ఆవాజ్' ఈవెంట్‌లో ఈ పాటను గ్రాండ్‌గా లాంచ్ చేస్తారని అభిమానులు భావించారు. అయితే అక్కడ ఆడియో వెర్షన్ మాత్రమే విడుదల చేశారు. దీంతో పూర్తి వీడియో కోసం ఆసక్తిగా ఎదురుచూసిన అభిమానులకు ఇప్పుడు మేకర్స్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. విడుదలైన కొద్ది సేపటికే ఈ పాట సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి దూసుకెళ్లింది. "హల్లల్లల్లో... హల్లో హల్లల్లల్లో హల్లల్లో... బావ చీర చొక్కా చిక్కడిపోవాలో..." అంటూ సాగే లిరిక్స్ యూత్‌ను బాగా ఆకట్టుకుంటున్నాయి. రొమాంటిక్ టచ్‌తో పాటు మాస్ ఎనర్జీని కలిపి రూపొందించిన ఈ పాటలో రామ్ చరణ్ స్క్రీన్ ప్రెజెన్స్ మరోసారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయన స్టైలిష్ స్టెప్పులు, రా అండ్ రస్టిక్ లుక్ అభిమానులను ఫిదా చేస్తున్నాయి. ఈ పాటకు ప్రముఖ రచయిత అనంత్ శ్రీరామ్ సాహిత్యం అందించగా, గాయని రక్షిత సురేష్ తన గాత్రంతో ప్రత్యేకమైన ఫీల్ తీసుకొచ్చారు. కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కంపోజ్ చేసిన డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్, జాన్వీ కపూర్ కెమిస్ట్రీ పాటకు మరో ప్లస్ పాయింట్‌గా నిలిచింది. ఇక 'పెద్ది' సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. 'చికిరి చికిరి', 'రయ్ రయ్ రా రా' పాటల నుంచి ట్రైలర్ వరకు ప్రతి అప్డేట్ అభిమానులను ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ సినిమా క్లైమాక్స్‌పై చిత్రబృందం పదే పదే ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు రూపొందించిన ఈ ముగింపు సన్నివేశం ప్రేక్షకులకు భారీ సర్‌ప్రైజ్‌గా నిలుస్తుందని చెబుతున్నారు. ప్రమోషన్స్ విషయంలో కూడా చిత్రబృందం ఎక్కడా తగ్గడం లేదు. దేశవ్యాప్తంగా ప్రత్యేక ఈవెంట్లు నిర్వహిస్తూ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేస్తున్నారు. బెంగళూరు, ఢిల్లీ, చెన్నై, విజయనగరం, హైదరాబాద్ నగరాల్లో వరుసగా భారీ ప్రమోషనల్ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్లాన్ చేశారు.

# 'రౌడీ జనార్ధన'లో 'కన్నప్ప' బ్యూటీ స్పెషల్ సాంగ్!




టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, టాలెంటెడ్ డైరెక్టర్ రవి కిరణ్ కోలా కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రౌడీ జనార్ధన'. ప్రముఖ నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఫిల్మ్‌నగర్ వర్గాల్లో ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ తెగ హల్‌చల్ చేస్తోంది. ఈ సినిమాలో మాస్ ఆడియన్స్‌ను ఊపేసే ఒక అదిరిపోయే స్పెషల్ సాంగ్ ఉండబోతోందట. దర్శకుడు రవి కిరణ్ ఈ పాట కోసం ఒక పవర్‌ఫుల్ సిచువేషన్‌ను సిద్ధం చేయగా, అందులో విజయ్ పక్కన స్టెప్పులేసేం దుకు 'కన్నప్ప' ఫేమ్ బ్యూటీ ప్రీతి ముకుందన్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమెతో చర్చలు నడుస్తున్నాయని, అంతా అనుకూలిస్తే రౌడీ హీరోతో కలిసి ప్రీతి ముకుందన్ మాస్ డ్యాన్స్‌తో థియేటర్లలో రచ్చ చేయడం ఖాయమని అంటున్నారు. ఈ సినిమాపై అంచనాలు పెంచే మరో క్రేజీ అప్‌డేట్ ఏంటంటే.. టాలీవుడ్ యాంగ్రీ మ్యాన్, సీనియర్ హీరో రాజశేఖర్ ఈ చిత్రంలో ఒక అత్యంత కీలకమైన పాత్రలో నటిస్తున్నారు. ఆయన క్యారెక్టర్‌ను మునుపెన్నడూ చూడని విధంగా, ఎంతో వైవిధ్యంగా డిజైన్ చేశారట. ముఖ్యంగా రాజశేఖర్ సరికొత్త లుక్ ఈ సినిమాకే పెద్ద హైలైట్‌గా నిలుస్తుందని ఇండస్ట్రీ టాక్. మహానటి కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ఓ వైపు 'రణబాలి' సినిమా చేస్తూనే, మరోవైపు ఈ 'రౌడీ జనార్ధన' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కమర్షియల్ సక్సెస్ అందుకోవాలని విజయ్ దేవరకొండ పూర్తి కసిగా ఉన్నాడు.

# బాక్సాఫీస్ వద్ద 'దృశ్యం 3' సునామీ..

**కేవలం 3 రోజుల్లోనే రూ. 100 కోట్ల క్లబ్‌లో మోహన్‌లాల్!**

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్, సెన్సేషనల్ డైరెక్టర్ జీతు జోసెఫ్ కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవేటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్ 'దృశ్యం 3' బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. థియేటర్లలోకి వచ్చిన కేవలం మూడు రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డు సృష్టించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం మూడో రోజు ముగిసే సమయానికి ఈ చిత్రం గ్లోబల్ వైడ్‌గా ఏకంగా రూ. 117.17 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించడమే కాకుండా, మలయాళ చిత్ర పరిశ్రమలో అత్యంత వేగంగా వంద కోట్ల క్లబ్‌లో చేరిన రెండవ సినిమాగా సరికొత్త చరిత్ర లిఖించింది. బాక్సాఫీస్ లెక్కల విషయానికి వస్తే ఇండియాలో ఈ సినిమా ఇప్పటివరకు రూ. 40.60 కోట్ల నెట్ వసూలు చేయగా, మొదటి రోజుతో పోలిస్తే శని, ఆదివారాల్లో కలెక్షన్లు భారీగా పుంజుకున్నాయి. విదేశాల్లో కూడా ఈ సినిమాకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతుండటంతో ఓవర్సీస్ మార్కెట్‌లోనే ఏకంగా రూ. 70 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసి సరికొత్త రికార్డు క్రియేట్ చేసింది. ఎప్పటిలాగే మలయాళ వెర్షన్ రూ. 11.65 కోట్ల నెట్ కలెక్షన్లతో టాప్‌లో నిలవగా, తెలుగు, తమిళ, కన్నడ వెర్షన్లు కూడా మంచి వసూళ్లను సాధిస్తున్నాయి. మిశ్రమ సమీక్షలు వచ్చినప్పటికీ జార్జ్‌కుట్టి పాత్రపై ఉన్న క్రేజ్ ప్రేక్షకులను థియేటర్లకు పరుగులు పెట్టిస్తుండటంతో కేరళలో దాదాపు 67% పైగా అక్యుపెన్సీతో థియేటర్లు హౌస్‌ఫుల్ బోర్డులతో దర్శనమిస్తున్నాయి. ఈ ఘన విజయంపై మోహన్‌లాల్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, గడిచిన 13 ఏళ్లుగా జార్జ్‌కుట్టి కుటుంబంపై ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ, నమ్మకానికి చేతులెత్తి మొక్కుతున్నానని అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్‌పై ఆంటోనీ పెరుంబావూర్ నిర్మించిన ఈ సినిమాలో మీనా, అన్సిబా, ఎస్తేర్ అనిల్ కీలక పాత్రలు పోషించారు.



Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713